

# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడానికి శనివారం సెలవు దినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. కొండపైన

2లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 33
సహర్
ఉ॥ 04 : 39




నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 09, ఏప్రిల్ 2023 | 16 పేజీలు




వివరాలు 2లో..



## తెలంగాణకు ఎయిమ్స్ ఇవ్వడం.. అదృష్టం

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
రూ.1336 కోట్లతో కొత్త భవనాలకు వర్చువల్‌గా భూమి పూజ

బీబీనగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : తెలంగాణకు ఎయిమ్స్ ఇవ్వడమనేది మా ప్రభుత్వానికి దక్కిన అదృష్టమని, అందులో భాగంగానే బీబీనగర్ ఎయిమ్స్‌కు రూ.1336 కోట్ల నిధులు ఇచ్చి నేడు ప్రారంభించుకోవడం జరిగిందని భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రి నూతన భవనాల నిర్మాణ పనులకు శనివారం ఆయన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో.. హస్తవ్యస్తం!



- నియోజకవర్గాలలో పట్టు కోల్పోతున్న హస్తం
- జిల్లాలో నేతల మధ్య సమన్వయ లోపం
- కోమటిరెడ్డి కొత్త పార్టీ ఏర్పాటు అనే ప్రచారం

2 లో..

- రైతులకు తప్పని నిరీక్షణ
- గతంలో నిర్వహించిన కేంద్రాల వద్దకే ధాన్యాన్ని తరలిస్తున్న రైతులు
- కుప్పలుగా పేరుకున్న ధాన్యం, జాడలేని కొనుగోలు కేంద్రాలు



## కొనుగోలు కేంద్రాలకు.. మోక్షం ఎప్పుడో..

పెన్‌పహాడ్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: గ్రామాలలో ఇప్పటికే వరి కోతలు మొదలై దాదాపు 15 రోజులు కాగా ఇప్పటికే 50 శాతం మంది రైతులు వరి పంట కోతలు పూర్తి చేశారు. సన్నాలను మిల్లర్లకు అరకొరగా అమ్ముకోగా దొడ్డు రకాలు సాగు చేసిన రైతులకు నిరాశే మిగిలింది. అయితే నేటికీ రాష్ట్ర ప్రభుత్వం గాని జిల్లా యంత్రాంగం గానీ ధాన్యం కొనుగోలుకు కేంద్రాలకు సంబంధించి

2లో...



## కరోనా వ్యాప్తితో అప్రమత్తం

10, 11న మాక్ డ్రిల్ నిర్వహణ
కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో నివారణ చర్యలు

నడిగూడెం, ప్రభాతవార్త : కరోనా వైరస్ వ్యాప్తి ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. వైరస్ సమస్య తొలగిందనుకున్న క్రమంలో కేసులు పెరుగుతుండడంతో ప్రజలు మరోసారి ఆందోళనకు గురవుతున్నారు. అసలే మండుతున్న ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న జనానికి కరోనా వైరస్ వ్యాప్తి అయోమయంలో పడేసింది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ఒక వైపు కేంద్ర ప్రభుత్వం మరో వైపు రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఆయా రాష్ట్రాల వైద్య ఆరోగ్యశాఖ మంత్రులకు ఆదేశాలు జారీ చేశారు. కరోనా మహమ్మారి వ్యాపించకుండా అరికట్టే విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో రాష్ట్రంలో మరోసారి సంబంధిత శాఖ అధికారులు కోవిడ్ కేసులు గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

2 లో..

## ప్రధాని మోడీ పర్యటనను నిరసిస్తూ సీపీఎం నిరసనలు




వివరాలు లోపలి పేజీల్లో...

# తెలంగాణకు ఎయిమ్స్ ఇవ్వడం మా ప్రభుత్వానికి దక్కిన అదృష్టం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందరంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ గడిచిన 9 ఏళ్ల కాలంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కరోనా, రెండు దేశాల యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో కేంద్రం అభివృద్ధి చేసు_్తన్నదన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చారన్నారు. రూ.1336 కోట్లతో బీబీనగర్ ఎయిమ్స్‌లో కొత్త భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.

**తెలంగాణకే తలమానికంగా నిలువనున్న బీబీనగర్ ఎయిమ్స్..**

దేశంలో ప్రాంతీయ అసమానతలు నివారించడానికి, నాణ్యమైన వైద్యం, విద్య కోసం సౌకర్యాలు కల్పించి తద్వారా సరసమైన విశ్వసనీయమూఇన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుక ఉద్దేశించిన ప్రధాన మంత్రి యోజన పథకాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించడం జరిగింది. దీనిలో భాగంగానే దేశ వ్యాప్తంగా 22 కొత్త ఎయిమ్స్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభ్కుత్వం శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాష్ట్రంలోని హైద్రాబాద్‌కు




కూతపెట్టు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండల కేంద్రంలో 201 ఎకరాల స్థలంలో ఎయిమ్స్ ఏర్పటుకు ప్రభత్వుం చర్యలు పూనుకుంది. ప్రభుత్వం రూ.1336 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో 720 పడకలతో హాస్ప త్రి కాంప్లెక్స్, 100 సీట్లతో మెడికల్ కాలేజి, 60 సీట్లతో నర్సింగ్ కాలేజి, 30 పడకలతో ఆయూష్ బ్లాక్ రెసిడెన్షియల్ సిబ్బంది వసతి యుజిపిఎజి విద్యార ఉథలకు హాస్టల్ వసతి నైట్ షెల్టర్ గెస్ట్ హౌజ్ ఆడిటోరియం కమ్యూనిటి సెంటర్ భవనాలతో పాటు అనేక ఆధునికమైన భవనాల నిర్మాణంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పే విధంగా పచ్చదనం ఏర్పాట్లు చేస్తునటన్లు ఎయిమ్స డైరెక్టర్ డా॥వికాస్ బాటియా తెలిపారు. పూర్తి స్థాయి నిర్మాణం జరుపుకుని బీబీనగర్ ఎయిమ్స అందుబాటులోకి రావడంతో బీబీనగర్ ఎయిమ్స తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిల్వనుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రబుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో ఎయిమ్స పని చేస్తుందని ఆయన తెలిపారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హస్తవ్యస్తం

శాలిగౌరారం, ప్రభాతవార్త

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ హస్త వ్యస్తంగా తయారైంది. పార్టీలో ఉన్న నాయకులకు ఎక్కడ కూడా పడడం లేదు. ఎవరికి వారు యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వర్గ విబేధాలు తారాస్థాయికి చేరుతున్నాయి. దీంతో కార్యకర్తలు మదన పడుతున్నారు. జిల్లా అధ్యక్షుడి నుంచి మండల స్థాయి వరకు వర్గ విబేధలు కాంగ్రెస్ పార్టీలో భగ్గుమంటున్నాయి. మొత్తానికి పార్టీ కలహాల కాంగ్రెస్‌గా మారింది. కాంగ్రెస్ కంచుకోటగా చెప్పుకుంటున్న నల్లగొండ జిల్లాలో అగ్ర నాయకులు చాలా మందే ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అస్తిత్వాన్ని కోల్పోవడం ఆ పార్టీకి  కోలుకోలేని దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కుందూరు జానారెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లాలో ఉన్నప్పటికి ఏ ఒక్కరి మధ్య సమన్వయం లేదంటున్నారు. ఎవరి వర్గాలు వారివే ఎవరి బల ప్రదర్శనలు వారే చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నేత నల్లగొండ నియోజకవర్గ శాసన సభ్యులుగా నాలుగుసార్లు విజయం సాధించి ప్రస్తుతం భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెండేళ్లుగా ఆయన నిత్యం మీడియాలో హాట్ టాపిక్‌గా మారిపోయారు. సొంత పార్టీలో ప్రతిపక్షంగా మారారు. వీరు జిల్లా నుంచి ఢిల్లీ రాజకీయాల వరకు ఏ అంశం మాట్లాడిన తన పార్టీకి సంబంధించిన నాయకులనే ప్రధానంగా టార్గెట్ చేస్తూ ఉంటారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఇంకా దుమారం రగులుతూనే ఉంది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్‌రెడ్డిలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జిల్లాలో హస్తం పార్టీకి పెద్ద దిక్కుగా ఉండేవారు. కాని ఆయన పార్టీ మారబోతున్నారని, లేదా కొత్త పార్టీ  ఏర్పాటు చేయబోతున్నారని ప్రచారం జోరుగా జరుగుతుంది. జిల్లాలో వర్గ పోరుతో పలువురు నాయకులు ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారు. మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో తాజాగా పార్టీ నియమించిన మండల కమిటీలు కొత్త చిచ్చు రేపాయి. రేవంత్‌రెడ్డి వర్గీయుడైన చల్లమల్ల కృష్ణారెడ్డి ప్రతిపాదించిన వారినే మండల పార్టీ అధ్యక్షులుగా నియమించారు. దీంతో పాల్వాయి స్రవంతి, పున్న కైలాస్ నేత తదితరులు ఈ కమిటీల ఏర్పాటును వ్యతిరేకించారు. అదేవిధంగా నకిరేకల్ నియోజకవర్గంలోని కట్టంగూరు, నార్కట్‌పల్లి, నకిరేకల్ అధ్యక్షులుగా జానారెడ్డి వర్గానికి చెందిన కొండేటి మల్లయ్య చెప్పిన వ్యక్తులనే నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ రెండు రోజుల క్రితం నియామక పత్రాలు అందజేశారు. కొండేటి మల్లయ్య బుధవారం నాలుగు మండలాల అధ్యక్షులను అధికారికంగా ప్రకటించారు. దీంతో ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆ నియామకాలను నిలిపివేసినట్లు తెలిపారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ నకిరేకల్‌లో పాత కమిటీలనే కొనసాగిస్తున్నట్లు ప్రెస్ నోట్ రిలీజ్ చేసినట్లు తెలుస్తుంది. దీంతో నకిరేకల్ నియోజకవర్గంలో నాయకులు  అయోమయంలో పడిపోయారు. మిర్యాలగూడ, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోను ఇదే లొల్లి జరుగుతుంది. జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకం జరిగి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో ఏర్పడలేదు. ఇంకోవైపు మండల కమిటీలు మారుద్దామని ప్రయత్నిస్తుంటే పార్టీలో గొడవలు జరుగుతున్నాయి. మిర్యాలగూడలో కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి వర్గం బత్తుల లక్ష్మారెడ్డి వర్గాల మధ్య పోటీ నడుస్తుంది. పైగా జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్ అదే నియోజకవర్గం కావడంతో తన పట్టు నిలుపుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. జానారెడ్డిని కాదని ఇక్కడ కొత్త అధ్యక్షులను నియమించే పరిస్థితి కనిపించడం లేదు. సూర్యాపేటలో మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి వర్గీయులకు అసలు పడడం లేదు. దీంతో ఇప్పటి వరకు ఈ జిల్లా పార్టీ అధ్యక్షున్ని ప్రకటించలేదు. ఇప్పటికి చెవిటి వెంకన్న యాదవ్ ఇంకా కొనసాగుతున్నారు. రేవంత్‌రెడ్డి వర్గానికి చెందిన పటేల్ రమేష్‌రెడ్డి తన బలగాన్ని చాటుకునేందుకు జాల్లాలో పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇక నల్గొండలో కమిటీల ప్రస్తావన లేకుండా పోయింది. ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో ఇక్కడ కమిటీల వ్యవహారంలో ఎవరు తలదూర్చే పరిస్థితి కనిపించడం లేదు. తుంగతుర్తి నియోజకవర్గంలో అద్దంకి దయాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మధ్య వర్గ పోరుతో మండల కమిటీలు పూర్తిస్థాయిలో నియమించలేకపోతున్నారు. కమిటీ నియామకాల్లో జరుగుతున్న గొడవలు  ఈ లీడర్లను మరింత కలవరపాటుకు గురి చేస్తున్నాయి.

# కరోనా వ్యాప్తితో అప్రమత్తం

కరోనా వైరస్ లక్షణాలతో ఇబ్బంది పడుతున్న వారు వెంటనే డాక్టర్లను సంప్రదించాల్సి ఉంటుంది. వ్యాధిగ్రస్తులను గుర్తించి నివారణ చర్యలు చేపట్టనున్నారు. కరోనా నిర్ధారణ పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. కరోనా పరీక్షలకు సంబంధించి ఆసుపత్రుల్లో సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గతంలో కరోనా బారిన పడిన వారికి మొదటి, రెండవ డోస్‌లతో పాటు బూస్టర్ డోస్ కూడా వేశారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో కరోనా వ్యాప్తి జరగకుండా చూసుకోవచ్చని అంటున్నారు. దేశంలో కరోనా పరిస్థితులు గమనిస్తే శుక్రవారం ఒక్కరోజు సుమారు 6 వేల వరకు కరోనా కేసులు నమోదైనట్లు వైద్యశాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సకాలంలో నివారణ చర్యలు చేపట్టకపోతే ఇబ్బందులు తప్పవంటున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 10, 11 తేదీలలో ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలపై మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు మాక్‌డ్రిల్ నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు కూడా జారీ చేశారు. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ వసతి, ఐసియులు, టెస్టింగ్ కిట్‌ల నిల్వ, మందులు తదితర అంశాలపై డ్రిల్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల వసతులు ఉన్నాయా అనే విషయమై మాక్ డ్రిల్‌లో పరిశీలిస్తారు. ఎక్కడైనా లోపాలుంటే గుర్తించి కావాల్సిన సదుపాయాలు సమకూరుస్తారు. పరికాలు, మిషన్లు, ఆక్సిజన్ ప్లాంట్లు, వెంటిలేటర్లు సరిగా పనిచేస్తున్నాయా లేదా అని పరిశీలిస్తారు. మాక్ డ్రిల్ నిర్వహణలో భాగంగా జిల్లాకొక నోడల్ ఆఫీసర్‌ను నియమించారు. మాక్ డ్రిల్ దా ్వరా డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, ఆశాలు, అంగన్‌వాడీలు ఎంత మంది ఉన్నారో వివరాలు సేకరిస్తారు. అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్నాయా లేదా, వాటి కండీషన్ ఎలా ఉంది తెలుసుకుంటారు. మాక్ డ్రిల్ నిర్వహించడంతో ఆసుపత్రుల్లో కావాల్సిన సౌకర్యాలను కల్పించుకునే అవకాశం కలిగి కరోనా వ్యాధిగ్రస్తులకు సరైన వైద్యం అందించే అవకాశం ఉంటుంది. దీంతో అధికారులు మాక్ డ్రిల్ నిర ్వహణకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. కేరళ, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కరోనా కేసులు నమోదవుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొ ంది. మిగిలిన రాష్ట్రాలను కూడా అప్రమత్తం చేసింది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. ముఖ్యంగా వృద్దులు, అనారోగ్యాలతో భాదపడేవారు మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కేసులు పెరుగుతున్నట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలు సైతం అప్రమత్తం అయ్యారు. భౌతిక దూరం పాటించడంతో పాటు మాస్కులు ధరిస్తున్నారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వేసవి కాలం ప్రవేశించగానే గత రెండేళ్లుగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. శీతాకాలంలో అదుపులో ఉన్నప్పటికీ వేసవిలో కరోనా కేసులు ఎక్కువ శాతం నమోదువుతుండడంతో ఎప్పటికప్పుడు అధికారులు, వైద్య సిబ్బంది అప్రమత్తం కాక తప్పడం లేదు. ఏది ఏమైనప్పటికీ కరోనా లక్షణాలు కలిగిన వారు ముందస్తుగానే గుర్తించి డాక్టర్లను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

(మొదటి పేజీ తరువాయి..)

స్వామి వారి దర్శనానికి సుమారు మూడు గంటలు, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పట్టింది. ప్రత్యేక దర్శనం ద్వారా 150రూపాయల టికెట్ కొనుక్కుని వెళ్ళే భక్తులు అధిక రద్దీ కారణంగా ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక దర్శనం టికెట్ ద్వారా క్యూలైన్‌లో చాలా వరకు వారి పరిచయాలను ఉపయోగించి వెళ్ళడం, అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడంతో టికెట్లు కొన్నవారు అధికారులతో గొడవకు దిగారు. ఇలా పరిచయాలను ఉపయోగించి వెళ్ళే భక్తుల వలన ఆలయ ఆదాయానికి గండి పడటమే కాకుండా ధర్మదర్శనం, ప్రత్యేక దర్శనం ద్వారా వెళ్ళే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారిని కట్టడి చేయాలని భక్తులు కోరారు. అలాగే భక్తుల రద్దీ పెరుగుతుండటంతో, ఎండలు ఎక్కువగా అవుతున్న కారణంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో చలువ పందిళ్ళు మరియు తాగునీటి సదుపాయం ఉండేలా ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు.

# కొనుగోలు కేంద్రాలకు మోక్షం ఎప్పుడో..

(మొదటి పేజీ తరువాయి..)



ఎలాంటి సమాచారం ఇవ్వక పోవడంతో రైతన్నలు కలవరానికి గురౌవుతున్నారు. మండలంలోని రైతులు వరి పంట వానకాలం సాధారణ సాగు విస్తీర్ణం 29110 ఎకరాల సాగుగాక ఈ ఖరీఫ్‌లో 29349 ఎకరాలలో వరి సాగు ఐనట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రస్తుతం అదనంగా 239 ఎకరాలు సాగు కావడం విశేషం అయితే వరి సాగు గణనియంగా పెరిగిన రికార్డును తన ఖాతాలో వేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వరి దాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం కనీసం మద్దతు దర కల్పించకపోవడం రైతులను ఆందోళనకు గుర్తిచేస్తుంది. మండలంలోని 40 శాతం కోతలు పూర్తయ్యాయి. మరో వారం పది రోజుల్లో 70 శాతం వరి కోతలు పూర్తయ్యే అవకాశం ఉన్నదని అంచనా అయితే రాష్ట్ర ప్రబుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రకటన చెయ్యకపోవడం మరోవైపు వర్షం ముప్పు పొంచి ఉండడంతో కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉన్నదాతలకు దాపురించింది. దీంతో చేసేదేం లేక గతంలో కొనుగోలు చేసిన ప్రదేశాలకు రైతులు తమ ధాన్యాన్ని తరలిస్తున్నారు. దీంతో ఆ ప్రదేశాల్లో దాన్యం కుప్పలుగా పెరుపోయ్యాయి. క్వింటాల్ వరి ధాన్యానికిక రాష్ట్ర ప్రభుత్వం, వానాకాలం సీజన్‌లో రూ.2060గా ప్రకటించింది. కానీ కొందరు రైతులు ప్రస్తుతం మిల్లర్లు క్వింటా వరి ధాన్యాన్ని రూ.1500 నుండి రూ.1800కు మించి కొనుగోలు చేయడం లేదు. రకరకాల ఆరబెట్టుకునేందుకు కల్లాలు అందుబాటులో లేకపోవడం ఇప్పట్లో ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాలు తెరుచుకునే పరిస్థితి లేని దిక్కు తోచని పరిస్థితులలో తక్కువ దరకు మిల్లర్లకు అమ్ముకుంటుున్నారు. రికార్డు స్తాయిలో వరి ధాన్యాన్ని సాగు చేస్తే ఆ ధాన్యం దిగుబడులు కొనుగోలు చేయాలంటూ ఏ ఒక్క పార్టీ, ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి విన్నవించకపోవడం గమనార్థం. మరోవైపు గత వారం రోజులుగా కురుస్తున్న ఆకావ వర్షాలకు పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్ర నష్టపోవాల్సి వచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పదింస్తుందా.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందా.. లేదా అన్నది వేచిచూడాల్సిందే...

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**నడిగూడెం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

యాసంగి ధాన్యం చేతికొచ్చిన నేపధ్యంలో గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా బిజెపి వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించడంలో ప్రభుత్వం విఫల మవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. ఐకెపి కేంద్రాలు లేక రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముతూ నష్ట పోతున్నారన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫల మైందన్నారు. ఆశించిన పంట దిగుబడి వచ్చినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారుల చేతుల్లో రైతులు నష్టపోతున్నారన్నారు. లాభాలు గడించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. మరో 20 రోజులు గడిస్తే పూర్తి స్థాయిలో పంట చేతికొచ్చి ధాన్యాన్ని రైతులు దళారులకు, రైస్‌మిల్లర్స్‌కు అమ్ముతారన్నారు. ఆ తరువాత కేంద్రాలు ప్రారంభించి కూడా ప్రయోజనం ఉండదన్నారు. రైతుల ఇబ్బందులను గుర్తించి గ్రామాల్లో వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆయన కోరారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు

**మునగాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో భిక్షాటన చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన అనాధ శవానికి స్థానిక సర్పంచ్ చింతకాయల ఉపేందర్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భిక్షాటన చేస్తూ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో అనారోగ్యానికి గురై మృతి చెందినట్లు తన దృష్టికి తీసుకురావడంతో గ్రామపంచాయితీ సిబ్బంది అంత్యక్రియలు చేపట్టారు. అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటు ఽకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రాజేష్, తిరుపయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతానికి ప్రచారం

**కోదాడ రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



ఈ నెల 16న కోదాడ పట్టణంలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ గడప గడపకు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఆడపడుచులకు బొట్టుపెట్టి ఆహ్వానించారు. వార్డులోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయపూడి వెంకటనారాయణ, పగడాల రామచంద్రారెడ్డి, తొగరు రమేష్, బీరవల్లి ప్రతాప్‌రెడ్డి, మార్కపుడి రామకృష్ణ, కొల్లు రంగారావు, కట్టెబోయిన వీరస్వామి, పోటు కోటేశ్వరరావు, ఖాజామొహినుద్దీన్, బత్తిని అచ్యుతరావు, తోట శ్రీను, రెడ్డిమల్ల నాగరాజు, బొడ్డ ప్రభాకర్, మట్ట నరసింహారెడ్డి, తంగెళ్లపల్లి బ్రహ్మం, చల్లా నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో అంబేద్కర్ జయంతి వారోత్సవాలు

**కోదాడ రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో వారం రోజుల పాటు జయంతి వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ వారోత్స వాల సందర్బంగా విద్యా ర్థినిలకు వివిధ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# శిక్షణా కేంద్రం మంజూరు హర్షణీయం

### రూ. 10 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

### నైపుణ్యాలు పెంపొందించేందుకు దోహదం

**నడిగూడెం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

వృత్తిపరంగా ప్రతి ఒక్కరు నైపుణ్యాలను కలిగి ఉంటారు. వృత్తులలో నైపుణ్యాలను ప్రదర్శించి నప్పుడే గుర్తింపు లభిస్తుంది. తద్వారా వృత్తి విలువలు పెంపొందుతాయి. నేటి సమాజంలో పాలకులు కూడా వృత్తులలో నైపుణ్యాలకు పదును పెట్టేందుకు గాను శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. శిక్షణా సంస్థలను కూడా ఏర్పాటు చేస్తున్నాయి. ఎవరైనా సరే వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఎంత గానో కృషి చేస్తారు. అవకాశాలు లేని వారు నష్టపోతుంటారు. ఈ క్రమంలోనే సివిల్ ఇంజ నీరింగ్‌లో పట్టభద్రులు అయిన యువత, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారికి వృత్తి నైపుణ్యంలో మెళకువలు నేర్పేందుకు వృత్తులకు సంబంధించి పలు అంశాలపై శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ నేపధ్యంలో ప్రభుత్వం సూర్యాపేట జిల్లా కేంద్రంలో వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు జీవో కూడా జారీ చేసింది. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(న్యాక్) సెంటర్‌ను సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేయడం పట్ల పలువురు పట్టభద్రులు అయిన సివిల్ ఇంజనీర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి ఆనందానికి అవధులు లేవు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి కృషి ఫలితంగా జిల్లా కేంద్రానికి న్యాక్ సెంటర్ మంజూరైంది. ముఖ్యమంత్రి కెసిఆర్ రూ. 10 కోట్లు నిధులు కూడా మంజూరు చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. సివిల్ ఇంజనీర్లు, నిర్మాణ రంగంలో పనిచేసే వారికి ఈ కేంద్రం తోడ్పడుతుంది. గతంలో శిక్షణ నిమిత్తం హైద్రాబాద్ వెళ్లేవారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి శిక్షణ కేంద్రం మంజూరు చేయడంతో అందుబాటులోకి వచ్చింది. ఈ కేంద్రం మానవ వనరుల అభివృద్ధితో పాటు నిర్మాణ పరిశ్రమ పురోభివృద్ధికి ఉత్పాదకత పెంపుకు న్యాక్ ఎంతగానో ఉపయోగపడుతుంది. పట్టభద్రులు అయిన సివిల్ ఇంజనీర్లు పలువురు అభిప్రాయ పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయడం శిక్షణకు అనువుగా ఉంటుందన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారు. న్యాక్ ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు రావడం పట్టభద్రులైన సివిల్ ఇంజనీర్లతో పాటు నిర్మాణ రంగంలో పనిచేసే వారికి మరెన్నో అవకాశాలు కలగనున్నాయి. సీఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి పలువురు ప్రజాప్రతినిధులు, సివిల్ ఇంజనీర్లు కృతజ్ఞతలు తెలిపారు. భవి ష్యత్‌లో సూర్యాపేట జిల్లా కేంద్రం మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి.

## సీపీఎం నాయకుల నిరసన

**నడిగూడెం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటనను వ్యతిరేకిస్తూ మోదీ గో బ్యాక్ అంటూ మండల కేంద్రమైన నడిగూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ప్రధాన రహదారిపై నాయకులు పార్టీ జెండాలను చేతబూని నిరసన తెలిపారు. ఈ సందర్బంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్ల ంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని మోదీ రాష్ట్రానికి వచ్చే అర్హత లేదన్నారు. సింగరేణి బొగ్గు గనులకు టెండర్లు పిలిచిన నరేంద్ర మోదీకి తెలంగాణలో అడుగు పెట్టే నైతిక హక్కు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా దేశం వివిధ రంగాల్లో నష్టపోతుందన్నారు. దేశ సమైక్యత, సమగ్రతకు, లౌకిక ప్రజా స్వామ్య వ్యవస్థకు ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసానికి బిజెపి పాల్పడు తుందన్నారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత ్వ రంగ సంస్థలను ప్రవేటీకరణ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ప్రజా సంఘాల బాధ్యులు ఎస్‌కె లతీఫ్‌బాబు, మస్తాన్, అనంతుల కృష్ణయ్య, కళ్యాణ్, నవీన్, వినోద్, గోపాల కృష్ణ, అర్జున్, అభిమన్యు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుపాములలో హాత్ సే హాత్ జోడో యాత్ర

**మునగాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షురాలు నలమాద పద్మావతిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఎఐసిసి అగ్రనాయకులు, ఎంపి రాహుల్ గాంధీ సందేశాన్ని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పాలక ప్రభుత్వాలు నెరవేర్చలేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విలాసకవి రామరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు జిల్లా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లిక్కి రామరాజు యా దవ్, జిల్లేపల్లి గోపి, పోలంపల్లి వీరబాబు, కేశగాని సీతయ్య, పోలంపల్లి వీరయ్య, తాళ్లపాక శ్రీను, పోలంపల్లి సతీష్, తాళ్లపాక సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనను నిరసిస్తూ సీపీఎం రాస్తారోకో

**మునగాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ శనివారం సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్బ ంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ బిజెపి ప్రభుత ్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆయన విమర్శించారు. వందే భారత్ రైలు ప్రారంభోత్సవానికి హైద్రాబాద్‌కు వస్తున్న సందర్బంగా ప్రధాన మంత్రి మోదీ విధానాలను వ్యతిరేకిస్తూ మోదీ గో బ్యాక్ అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, ఎస్‌కె సైదా, బచ్చలకూర స్వరాజ్యం, జిల్లేపల్లి శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నాయకురాలి మృతికి సంతాపం

**మునగాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి గట్టు వెంకట్రామయ్య సతీమణి, గట్టు సుశీలమ్మ మృతి పట్ల సిపిఎం నాయకులు శనివారం సంతాపం తెలిపారు. ఆమె భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. గ్రామంలో పార్టీ కార్యక్రమాల్లో ఆమె చురుగ్గా పాల్గొనడంతో పాటు పార్టీ కార్యకలాపాల్లో భర్తకు అండగా ఉండేవారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, దేవరం వెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న, చందా చంద్రయ్య, ముల్కలపల్లి రాములు, షేక్ సైదా, జిల్లపల్లి శ్రీనివాస్, మాతంగి వెంకన్న, మాతంగి పుల్లయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# వందే భారత్ రైలు తయారీ దేశానికే గర్వకారణం

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మేక్ ఇన్ ఇండియాలో తయారు చేసిన వందే భారత్ రైలు దేశానికే గర్వకారణమని బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. సికింద్రాబాద్ నుండి నల్లగొండ మీదుగా తిరుపతి వరకు వెళ్లేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శనివారం సికింద్రాబాద్‌లో వందే భారత్ ట్రైన్‌ను ప్రారంభించారు. ఆ రైలు నల్లగొండ మీదుగా వెళ్తూ రైల్వే స్టేషన్‌లో ఆగగా బిజెపి శ్రేణులు, ప్రజలతో కలిసి వారు రైలుపై పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ నల్లగొండ మీదుగా తిరుపతికి అతి తక్కువ సమయంలోనే భక్తులు వెళ్లే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ వందే భారత్ రైలును ఏర్పాటు చేయడం గర్వకారణమని జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉందా లేదా అన్న అనుమానం



కలుగుతుందని, కల్వకుంట్ల కుటుంబ పాలన అంతా స్కామ్‌లు, లీకేజిలతోనే సాగుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. తెలంగాణ సంపదను దోచుకుని బిజెపికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలకు ఎన్నికల ఖర్చులను భరిస్తానని కెసిఆర్ హామీ ఇవ్వడం చూస్తే తెలంగాణను ఏ విధంగా దోచుకున్నారో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో పరీక్షలను కూడా సరిగా నిర్వహించలేని ప్రభుత్వం వ్యాపార దృష్టితో అవినీతి పాలన సాగిస్తూ కెసిఆర్ కుటుంబం పబ్బం గడుపు కుంటుందన్నారు. రానున్న ఎన్ని కల్లో రాష్ట్రంలో కూడా బిజెపి జెండా ఎగురవేయడం ఖాయంగా కనిపిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, పోతేపాక సాంబయ్య, కంకణాల నివేదితరెడ్డి, డాక్టర్ నాగం వర్షిత్‌రెడి , కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, బోగరి అనిల్, బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, గుర్రం వెంకన్న, దాసరి సాయి, వివిధ మోర్చాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే కూసుకుంట్ల

*మర్రిగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మహ్మద్ హకీమ్ కుమారుడు మహ్మద్ ఆస్జాద్ మార్చి 30వ తేదీన అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ భాదిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కాగా హకీమ్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశాడని, ఆయన కుమారుడు అస్జాద్ ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో తొలిసారిగా తన ఓటు హక్కును వినియోగించుకుని బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఓటు వేశారన్నారు. అనారోగ్యానికి గురైన అస్జాద్ మూడు రోజుల పాటు చికిత్స పొంది మృతి చెందినట్లు పలువురు తెలిపారు. ఆయన వెంట జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తోటకూరి శంకర్, సర్పంచ్ నల్ల యాదయ్య, బచ్చు రామకృష్ణ, విష్ణు, పందుల యాదయ్య, పందుల రాములు గౌడ్, కొలుకులపల్లి యాదయ్య, మారగోని వెంకట్, దేవేందర్, భాస్కర్, పందుల కృష్ణ, రాపోలు యాదగిరి, రవి, దినేష్ పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం జగిని టెక్స్‌టైల్స్, డెంటల్ కేర్ ఆధ వ్యర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని డిఎస్పీ నరసింహారెడ్డి తెలిపారు. శనివారం జగిని టెక్స్‌టైల్స్, డెంటల్ కేర్ సంస్థల ఆధ్వర్యంలో టూ టౌన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో జగిని సంస్థల అధినేత జగిని వెంకన్న నిరంతరం ముందుంటా రన్నారు. వేసవిలో చలివేంద్రాల ఏర్పాటుతో పాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతూ పట్టణ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని అభినందించారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే పరిస్థితి ఉన్న క్రమంలో ప్రజలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్య



పరిరక్షణ చూసుకోవాలని సూచించారు. జగిని సంస్థల సేవలు మరింత విస్తరించాలని, జగిని సంస్థలను స్పూర్తిగా తీసుకుని మరిన్ని స్వచ్ఛంధ సేవా సంస్థలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగిని సంస్థల అధినేత జగిని వెంకన్న, సీఐలు ఆదిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చీర్ల శ్రీనివాస్, ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ జగిని ఆదిత్య, యామా దయాకర్, జగిని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్‌ను పరామర్శించిన మున్సిపల్ సిబ్బంది

*ఆలేరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యకు ఇటీవల శ్రీకర్ హాస్పిటల్‌లో శాస్త్ర చికిత్స కావడంతో ఈ విషయాన్ని తెలుసుకుని హైదరాబాద్ తన నివాసం వద్దకు వెళ్లి శనివారం రోజున మున్సిపల్ కార్యాలయం సిబ్బంది పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ స్వామి ప్రసాద్, బాలకుమార్, కార్యాలయ సిబ్బంది జైనొద్దిన్, ఎల్లయ్య, రమేష్, వెంకటేష్, సుదీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రక్తం చిందించి మానవాళికి శాప విమోచనం చేసిన ఏసుక్రీస్తు

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*




మానవుల పాపాల నిమిత్తం యేసు క్రీస్తు శిలువపై రక్తం చిందించి మానవాళికి శాపవిమోచనం చేశారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. లోకానికి శాంతి, ప్రేమను పంచి చనిపోయి తిరిగి మూడవ రోజు లేచిన గొప్ప వ్యక్తి అన్నారు. యావత్ ప్రపంచం సంతోషంతో జరుపుకుంటున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ నెంబర్ తీగల జాన్‌శాస్త్రి, టిఎస్ క్రిస్టోఫర్, జయప్రకాష్, పసల శారయ్య, జెన్ ఎలీషా, ఆనందప్రకాష్, దేవిడ్‌రాజు, శరత్ చంద్ర రాజు, విలియమ్స్, దున్న ప్రేమ్‌కుమార్, ఫ్రాన్సిస్, ప్రశాంత్, మస్తగిరి, జయకర్, మరియరాణి, జోసఫ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్రల రాష్ట్ర స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి

*మర్రిగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

ఈ నెల 9న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఆరోగ్యమిత్రల రాష్ట్ర స్థాయి సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆరోగ్య మిత్రలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య మిత్రలను స్కిల్డ్ ఎంప్లాయిస్‌గా గుర్తించి అర్హతకు తగినట్లుగా వెంటనే క్యాడర్ మార్పు చేయాలని, కనీస వేతనం రూ. 28 వేలతో పాటు టిఎ, డిఎ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించి షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని, విధి నిర్వహణలో మరణించిన ఆరోగ్య మిత్రలకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించాలని డిమాండ్లను పరిష్కరించుకునేందుకు సమావేశంలో పాల్గొనాలన్నారు.

## కొండమల్లేపల్లిలోని స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన డిఈఓ

*కొండమల్లేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లిలోని స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలను డిఈఓ బిక్షపతి సందర్శించారు. ఈసందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయురాళ్ల సమన్వయలోపం ఉందని స్పెషల్ ఆఫీసర్ విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలో కూడా స్పెషల్ ఆఫీసరుకు నోటీసులు ఇవ్వడం జరిగిందని కానీ ఆమె వ్యవహారంలో ఎలాంటి మార్పు రావడం లేదని పూర్తిస్థాయిలో నివేదికను తయారుచేశాము. ఈనివేదికను జిల్లాకలెక్టర్‌కి పంపడం జరుగుతుందన్నారు. ప్రాథమిక స్థాయిలో నేను షోకాజు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. నివేదిక పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ త్వరలో పాఠశాలలో నిర్లక్ష్యంగా ఉన్న ఉపాధ్యాయురాళ్లకు, స్పెషల్ ఆఫీసర్‌కు ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటారన్నారు. ప్రభుత్వం బాలిక విద్యార్థుల విద్యపట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటూ, వారి విద్య, ఆరోగ్యం కోసం ఎంతో ఖర్చు చేస్తుందన్నారు. పాఠశాలలో ఆగంతకుడు చొరబడ్డ విషయంపై పోలీస్ శాఖ నుంచి నివేదిక రాగానే అతడి వివరాలు వెల్లడిస్తామన్నారు. విద్యార్థినుల ఆహారం విషయంలో పాఠశాలలో మెనూ పాటిస్తూ ఎప్పటికప్పుడు తనిఖీచేస్తామని తెలిపారు.

## వైకుంఠదామంను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*ఆలేరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపాలిటి కేంద్రంలో ప్రతి శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపులో జరిగే ప్రజా దర్బార్లో ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో 10, 11, 12 వార్డులలో ఎస్సీ కాలనీలో పర్రె కాలువను వద్ద ఉన్న స్మశాన వాటికను వైకుంఠదామంగా ఏర్పాటు చేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి శనివారం రోజున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, జింకల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

*మర్రిగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్‌లో నేడు మండలంలోని తిరుగండ్లపల్లి, ఎరుగండ్లపల్లి, మర్రిగూడ, వట్టిపల్లి, దామెరభీమనపల్లి ఎంపిటిసిల పరిధిలోని గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిధులుగా హాజరవుతారని తెలిపారు.

## తెలంగాణకు వచ్చే నైతిక హక్కు మోదీకి లేదు

*కోదాడ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



తెలంగాణ విభజన చట్టంలోని హామీలను అమలు పరచడంలో బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు పూర్తి స్థాయిలో అన్యాయం చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం హైదరాబాద్‌కు వస్తున్న ప్రధాని మోదీ పర్యటనను నిరసిస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విభజన చట్టంలోని తెలంగాణ లోని జిల్లాకు నవోదయ పాఠశాలలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఐటిఐ గిరిజన యూనివర్సిటీ, తెలంగాణలో ఉన్నత విద్యా మండలి ఏర్పాటు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కొంగు బంగారం అయిన బొగ్గు గనులను ప్రైవేట్‌పరం చేసేందుకు ప్రయత్నిస్తున్న నరేంద్ర మోదీ విధానాలపై యావత్ తెలంగాణ లోకం తిరగబడాలని, మతోన్మాద బిజెపి, నరేంద్ర మోదీని ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన తెలంగాణ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రూరల్ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు., పట్టణ కార్యదర్శి ఎస్‌కె లతీఫ్, నాయకులు మాతంగి ప్రసాద్, కె. రమేష్, కొండలు, అంజమ్మ, ఎస్‌కె జానీ, రహిమాన్, గోసు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ సందర్భంగా కోదాడలో రన్ ఫర్ జీసస్

*కోదాడ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*




కోదాడ యునైటెడ్ ఫాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందర్భంగా శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని కోఆప్షన్ సభ్యులు జానకి యేసయ్య పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవరెండ్ యేసయ్య మాట్లాడుతూ ఏసు ప్రభువు లోక పాపములను మోసుకుంటూ దేవుని గొర్రె పిల్లగా తనను తాను తగ్గించుకుని మానవాళి రక్షణ నిమిత్తం తన ప్రాణాన్ని బలిగా అర్పించి మూడవ రోజు తిరిగి లేచిన సందర్భంగా ఈస్టర్‌డేను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు గొప్ప ప్రాముఖ్యత కలిగిన పండుగగా జరుపుకుంటామని తెలిపారు. క్రైస్తవ సమాజానికి శుభవార్తగా చెప్పుకునే ఈ రోజు రాజీవ్ చౌక్ నుండి ఖమ్మం క్రాస్‌రోడ్డు వదరకు శాంతియుతంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, కోర్ కమిటీ ఛైర్మన్ కె. జోసెఫ్, కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు జిఆర్ అబ్రహం, సామ్యూల్, రామారావు, రూపస్ నాయక్, అబ్రహం, ప్రభుదాస్, ఫౌల్‌చారి, సుందర్‌రావు, డేవిడ్ రాజారావు, జోసఫ్‌రాజు, ఏసయ్య, శ్రీనివాస్‌గౌడ్, జగ్గునాయక్, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలో విరాజిల్లుతున్న మతసామరస్యం

*కోదాడ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో మతసామరస్యం విరాజిల్లుతుందని టిఆర్ఎస్‌కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీం అన్నారు. శనివారం పట్టణంలోని గాంధీ పార్కు వద్ద సిటీ కేబుల్ రమణారెడ్డి ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. హిందూ, ముస్లింల ఐకమత్యానికి, సోదరభావానికి రంజాన్ మాస ఇఫ్తార్ విందులే ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. కుల మతాలకు అతీతంగా హిందూ సోదరులు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటుకుంటున్నారని తెలిపారు. ప్రతి పండుగలకు పరస్పరం సహకారం అందించుకుంటూ హిందు ముస్లిం ఐక్యతను చాటుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మత గురువు ముఫ్తీ అతహర్, రమణారెడ్డి, నాయకులు అబు, అలీమ్, జానిమియా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూస్తున్న రైతులు

*అనంతగిరి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూస్తున్నారని అమీనాబాద్ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమై పది రోజులు కావస్తున్నా నేటికీ ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఒక పక్క ఉరుములు, మెరుపులు మబ్బులు పట్టి వాతావరణం చల్లబడి వానలు వచ్చే ప్రమాదం ఉందని వాతావరణ పరిశోధకులు చెబుతున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వెంటనే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు గిట్టుబాటు ధర అందించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో రైతులు దళారుల చేతుల్లో మోసపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. రోజుకొక ధరతో దళారులు రైతులను మోసపూరిత మాటలతో దండుకుంటున్నారని తెలియజేశారు. తక్షణమే ఐకెపి కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సీపీఎం నాయకుల నిరసన

*కోదాడ రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటనను వ్యతిరేకిస్తూ మోదీ గో బ్యాక్ అంటూ పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ప్రధాన రహదారిపై నాయకులు పార్టీ జెండాలను చేతబూని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వర్లరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని మోదీ రాష్ట్రానికి వచ్చే అర్హత లేదన్నారు. సింగరేణి బొగ్గు గనులకు టెండర్లు పిలిచిన నరేంద్ర మోదీకి తెలంగాణలో అడుగు పెట్టే నైతిక హక్కు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా దేశం వివిధ రంగాల్లో నష్ట పోతుందన్నారు. దేశ సమైక్యత, సమగ్రతకు, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసానికి బిజెపి పాల్పడుతుందన్నారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జుట్టుకొండ బసవయ్య, ముత్యాలు, వెల్ది పద్మావతి, దాసరి శ్రీనివాస్, సాయికుమార్, ఏసోబు, వెంకన్న, రాంబాబు, ఉపేందర్, వీరబాబు, సత్తిరెడ్డి, సైదులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతోనే నియోజకవర్గ అభివృద్ధి

*చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి అన్నారు. శనివార ం బిఆర్ఎస్ పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన యువజన కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. యువత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు సహకరిస్తూ ఆయన బాటలో నడుస్తూ ఆయన గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు జోగు శ్రీకాంత్, యూత్ నాయకులు ఎస్‌కె యాసిన్, గణేష్, వంశీ, రాజేష్, చింటు, నాని, నరేష్ పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



ఈ నెల 10న కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించతలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నకిరేకల్ నియోజక వర్గ కార్యదర్శి దుబ్బ విఘ్నేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటి స్థలం ఉన్న వారికి ఇళ్ల నిర్మాణానికి రూ. 6 లక్షలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వారికి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, రోజు వారీ వేతనం రూ. 600 ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని, ఎండలో పనిచేస్తున్న ఉపాధి కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, పనిముట్లు ఉచితంగా పంపిణీ చేయాలని పలు డిమాండ్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని మండలంలోని ఉపాధి హామీ కూలీలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## వందే భారత్ రైలుకు ఘన స్వాగతం

*చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



సికింద్రాబాద్ నుండి తిరుపతికి వెళ్తున్న వందే భారత్ రైలుకు చిట్యాల పట్టణంలో పలు పార్టీల నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రజల సందర్శనార్థం ప్రారంభోత్సవం రోజున చిట్యాలలో కొద్దిసేపు రైలును నిలిపారు. యువకులు సెల్ఫీ దిగడానికి పోటీలు పడ్డారు. రైల్వేశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. రైల్వే పోలీసులు బందో బస్తు ఏర్పాటు చేశారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

*చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*

ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటనను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర ్భంగా నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగా నాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్ముతూ ప్రైవేట్ పరం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలం గాణకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనుదనే సీపీఎం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, పార్టీ మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, కడగంచి నర్సింహ, చారి, రమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

*చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నకిరేకల్ నియోజకవర్గ కార్యదర్శి దుబ్బ విఘ్నేశ్వర్ పిలుపునిచ్చారు. డబుల్ బెడ్‌రూమ్ ఇంటి స్థలాలు ఉన్న వారికి నిర్మించుకోవడానికి రూ. 6 లక్షలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వారికి పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, ఉపాధి హామీ కూలీలకు రోజు వారీ వేతనం రూ. 600 ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు

*అర్వపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*

అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని తెలంగాణ అర్ధగణాంక శాఖ డైరెక్టర్ జి. దయానంద్ శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డి. శివకుమార్, సూర్యాపేట ముఖ్యప్రణాళిక అధికారి గూడ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ రమణ, డిప్యూటీ గణాంక అధికారి కిషన్, డిప్యూటీ డివిజనల్ గణాంక అధికారి బి. లింగయ్య, మండల ప్రణాళిక గణాంక అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మూతపడ్డ నీటి శుద్ధిజలాల కేంద్రం

## శుద్ధి జలాలు అందక ఇబ్బంది పడుతున్న పెన్‌పహాడ్ గ్రామ ప్రజలు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో 2011/12వ సంవత్సరంలో ఎంపీ ల్యాండ్స్ నిధులు రూ.3 లక్షల 50 వేలతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నాటి మాజీ మంత్రి శాసనసభ్యులు రామిరెడ్డి దామోదం రెడ్డి చేతుల మీదుగా ది.26/05/2012 తారీఖున ప్రారంభించారు. కానీ రెండు సంవత్సరాలు మాత్రమే గ్రామ ప్రజలకు తక్కువ ఖర్చుతో శుద్ధ జలాలు అందించారు. తర్వాత ఈ కేంద్రంలోని మోటార్, ఇతర సామాగ్రి మరమ్మతులకు గురి కావడంతో ఈ నీటి శుద్ధి కేంద్రాన్ని పట్టించుకున్న నాడుదే లేకపోవడంతో గత 9 సంవత్సరాలుగా



పెన్‌పహాడ్ గ్రామ ప్రజలకు మండల కేంద్రం అయినందున మండలానికి వివిధ అవసరాల నిమిత్తం వచ్చే ప్రజలకు శుద్ధ జలాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా గ్రామంలో 3 ప్రయివేట్ శుద్ధజాలల కేంద్రాల నిర్వాహకులు ఉన్నప్పటికీ అధిక రెట్టకు శుద్ధ మంచినీటిని కొనుగోలు చెయ్యాక తప్పకపోవడంతో తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. వేసవిలో ఎక్కువ నీరు అవసరం ఉంటుంది కాబట్టి ఇంకా అధిక ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అనాడు ప్రభుత్వం ఏర్పాటు చేసి మరమ్మతులకు గురై మూతపడిన నీటి శుద్ధ జలాల కేంద్రాన్ని మరమ్మత్తులు చేపట్టి గ్రామ ప్రజలకు మండలానికి వచ్చేపోయే ప్రజలకు మంచి నీటి శుద్ధ జలాలు అందించి ప్రజలు ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# తుమ్మలపల్లి గ్రామంలో బలగం సినిమా ప్రదర్శన

మోతె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: మానవ సంబంధాలను ఆవిష్కరించిన గొప్ప సినిమా బలగం, పల్లె పల్లెన ప్రతి గడపల్లో ఉండే నిజమైన సంఘటనలను కళ్లకు కట్టేలా చూపించిన సినిమా ఎంతో మంది ఆదరాభిమానాలు పొందుతున్న ఈ సినిమాను ఇప్పుడు గ్రామాల్లో పెద్ద స్క్రీన్‌పై ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమం లోనే మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో ప్రదర్శించారు. అయితే సినిమా చూస్తు చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ కన్నీరు పెట్టుకున్నారు. గ్రామస్తులతో కలిసి సినిమాను వీక్షించిన సర్పంచ్ వాసం శెట్టి రమేష్ సైతం వారితో బావోద్వేగాన్ని పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ విలువలు మరిచి, స్వార్థాలతో, ద్వేషాలతో చిన్న చిన్న గొడవలకే దూరం అవుతున్న బంధాలకు బలగం సినిమా కనువిప్పు కలిగిస్తుందని గ్రామంలో విలువలు మరిచి దూరం అవుతున్న కుటుంబాలు ఈ సినిమా చూస్తే కలవాలనే ఆలోచనతోనే బలగం మూవీని ప్రదర్శించామని తెలిపారు. మా



గ్రామంలోని ప్రజలు అధికంగా వచ్చివారి బలగంతో కలిసి బలగం సినిమాను వీక్షించారు. ఆ సినిమా చూసిన ప్రతి ఒక్కరు చివరి 15 నిమిషాలు కన్నీటి పర్యంతం అయ్యారు. ఎంతైనా బలగం సినిమా చూసిన ఆ ఊరు అందరి బలగాలని దగ్గర చేసింది.

## నిరుద్యోగుల కోసం నిరాహార దీక్ష: కోఆర్డినేటర్ గ్యార నరేష్

ఆలేరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటి కేంద్రంలో వైయస్సార్ టీపీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల కోసం కొట్లాట ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ గ్యార నరేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం దోరణి అవలభిస్తుందని అని అన్నారు. రాష్ట్రంలో ఒక నియంత పాలన కొనసాగుతుందని వేలాది మంది నిరుద్యోగులు ఆత్మాహత్యలు చేసుకుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఏమాత్రం విద్యార్థుల పైన నిరుద్యోగుల పైన చిత్తశుద్ధి లేదు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల అధ్యక్షులు రాగోళ్ల శ్రీను, మటకొండూరు మండల దండు మహేందర్, గుట్ట మండల అధ్యక్షులు తోటకూరి రవి, ఆలేరు ఎస్‌సీసెల్ అధ్యక్షులు ఎర్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేస్తే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు: కొమురయ్య

ఆలేరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



అంకిత భావంతో పనిచేస్తే, ఎంతటి లక్ష్యాలనైనా చేరుకోవచ్చని, రాష్ట్ర దేవాదాయ శాఖ లీగల్ ఆఫీసర్ అయి కొమురయ్య అన్నారు. శనివారం ఆయనను ఆలేరులో ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే విజయం మనదేనన్నారు. సమాజ సేవలు బాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మొహమ్మద్ ఖుర్షీద్ పాషా, ఆలేరు బొందుగుల మాజీ సర్పంచులు ఆకవరం మోహనరావు, జూలుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, రాజేశ్వర్ రావ్, చింతకింది వెంకటేశ్వర్లు, చొప్పదండి పూర్ణ చందర్, సంతోష్, జగదీశ్వర్, పరుశురాములు, పార్థ సారథి, శేషగిరిరావు, కరుణాకర్, తదితరులున్నారు.

## దిశ గ్రామీణ అభివృద్ధి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

అర్వపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: దిశ గ్రామీణ అభివృద్ధి సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శనివారం జాజిరెడ్డిగూడెం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దిశ ప్రోగ్రాం కన్వీనర్ దడిపల్లి వెంకట్ మాట్లాడుతూ వివిధ ఆటల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఏప్రిల్ 14న భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. దిశ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ గొల్లబోయిన అంబేద్కర్ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అంజమ్మ, ఆయా లక్ష్మమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ అంతరాయం

అర్వపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: అర్వపల్లి సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం నేడు( ఆదివారం ) ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ అంతరాయం కలుగునని ఏఈ వాస శ్రీకాంత్ తెలిపారు. మండల పరిధిలోని అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, కాసర్ల పహాడ్, పర్సాయపల్లి, తుంగగూడెం, సీతారాంపురం, బొల్లంపల్లి, రామన్నగూడెం, కొత్తగూడెం, గ్రామాల ప్రజలు విద్యుత్‌శాఖకు సహ కరించాలని ఆయన కోరారు.

## అనుమానస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

ఆత్మకూర్‌ఎస్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:





మండల పరిధిలోని ఇస్తాల పురం గ్రామంలో అనుమానస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శనివారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నిమ్మల ఉమాదేవి 70 తన ఇంట్లో అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు తెలిపారు. ఉమాదేవికి గత 40 ఏళ్ల క్రితం పెన్‌పహాడ్ మండల కేంద్రంకు చెందిన రంగినేని పర్వతరావుతో వివాహం జరిగి కూతురు అయ్యాక విడాకులు అయ్యాయి. అప్పటి నుండి గ్రామంలో తమ సోదరుల సహకారంతో గ్రామంలో నివసిస్తుంది. 20 ఏళ్ల క్రితం ఉమాదేవి కూతురు ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. శనివారం దయం సుమారు 11 గంటల కు ఇంట్లో ఉన్న ఉమాదేవిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని సోదరుడు నిమ్మల సుగుణ రావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదవ్‌రెడ్డి తెలిపారు. ఎస్పీ రాజేంద్రప్రసాద్, డీఎస్పీ నాగభూషణం, రూరల్ సీఐ సోమనారాయణ సింగ్, సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు.

## గౌడుల సమస్యలపై కలిసి పోరాటం చేయాలి

మోతెనకల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



గౌడుల సమస్యలపై గౌడ సంఘం నాయకులు కలిసి వారి హక్కులను సాధించుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యేలికట్టే విజయ్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆఫీస్‌లో సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జనాబా ప్రకారం రాష్ట్రంలో బీసీలు అధిక శాతంలో ఉండగా పదవులు మాత్రం రాకపోవడం బాదాకరమని ఇకనైనా బీసీలు ఏకతాటిపై రావాలని రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ చిత్తలూరి నారాయణగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగాని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి తాదూరి సైదులుగౌడ్, జిల్లా కార్యదర్శి కారింగుల శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు జలగం మల్లేష్‌గౌడ్, మద్ది మహేష్‌గౌడ్, తదితరులు హాజరయ్యారు.

## మోడీ గో బ్యాక్

మోతెనకల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను అమలు పరచని మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలతో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమంలో చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం, సీపీఐ




మండల కార్యదర్శులు కందాల శంకర్‌రెడ్డి తొట్ల ప్రభాకర్ మాట్లాడుతూ విభజన చట్టంలో బాగంగా హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ చేస్తూ కార్పొరేట్ శక్తులకు, అప్పగిస్తూ బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేయడానికి కుట్ర పన్నారని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సీపీఎం సీపీఐ నాయ కులు గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, కందాల కృష్ణారెడ్డి, ఎర్ర ఉప్పల్‌రెడ్డి, బాణాల విజయరెడ్డి, జటంగి లింగయ్య, పులిసారి వెంకట, ముత్య బోనగిరి లింగయ్య, తొట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్‌గా పల్లగొర్ల మోదీరాందేవ్

**యాదాద్రిభువనగిరి (ప్రతినిధి), ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మా జ్యోతిరావ్‌పూలే జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్‌గా పల్లగొర్ల మోదీ రాందేవ్‌నూ నియ మిస్తూ జీవో జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత మహనీయుని కమిటీలో చోటు దక్కడం అదృష్టంగా భావి స్తున్నానని, 15 సంవత్స రాలుగా తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసినందుకు వైస్ చైర్మన్‌గా భాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వానికి, ఎంపి ఆర్ కృష్ణన్నక,బీసి శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బీసీ భవన్‌లో చైర్మన్,వైస్ చైర్మన్‌లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్‌యాదవ్, బీసీ సంఘం కన్వీనర్ లాల్ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు అంజి, వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్, శ్రీకాంత్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**యాదాద్రిభువనగిరి (ప్రతినిధి), ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



భువనగిరి పట్టణంలోని 17వార్డు నవత ట్రాన్స్‌పోర్ట్ పక్క వీధిలో కొల్లోజు వజ్రమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డు బిఆర్ఎస్ నాయకులు చెన్న మహేష్, వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్, గోపాల్, దాసోజు విశ్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

**యాదాద్రిభువనగిరి (ప్రతినిధి), ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



తెలంగాణ పర్యటనలో భాగంగా హైద్రాబాద్ విచ్చేస్తున్న నరేంద్రమోదీ రాష్ట్రంలో ప్యాకేజీల వ్యవస్థ,పేపర్ లీకేజీలపై మాట్లాడాలని, లేని పక్షంలో అడ్డుకుంటామని పిలుపునిచ్చిన యూత్ కాంగ్రెస్ శివసేనారెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులను పోలీసులు శనివారం ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వనగంటి వెంకటేశ్‌యాదవ్, బండారి సాయి, వట్టిపల్లి అజయ్, బండారి నవీన్, బండారి భార్గవ్, బండారి మనోజ్, అఖిల్‌లను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.

## కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో కాకతీయ కమ్మ సేవా సమితి -చౌటుప్పల్ వారి ఆధ్వర్యంలో వక్కంటి తిరుపతయ్య జ్ఞాపకార్థం ఆయన సతీమని వక్కంటి నాగేంద్రమ్మ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, మాజీ సర్పంచు పాశం సంజయ్‌బాబు, కాకతీయ కమ్మ సేవా సమితి అధ్యక్షులు రావి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షులు వక్కంటి రాజచంరద ం, కార్యదర్శి కానూరి రాంబాబు, కోశాధికారి రావి ప్రసన్న కుమార్, కట్కూరి కిరణ్, చిలువేరు మంగయ్య తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి నివాసంలో శనివారం గుండాల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ పురుగుల మల్లేష్‌యాదవ్ సమక్షంలో సుమారు 300మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరగా వారందరికి ఎమ్మెల్యే గొంగిడి సునిత డిసిసిబి చైర్మన్,టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారని, పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పురుగుల



మల్లేష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, తుర్కల షాపురం మండల సర్పంచ్ జక్కుల రాములుయాదవ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పురుగుల యాదలక్ష్మి, గుండాల పిఏసిఎస్ వైస్‌చైర్మన్ పూల శ్యామల,వార్డుసభ్యులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు: అయిల కొమురయ్య

**ఆలేరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



అంకితభావంతో పనిచేస్తే ఎంతటి లక్ష్యాలనైనా చేరుకోవచ్చని రాష్ట్ర దేవా దాయ శాఖ లీగల్ ఆఫీసర్ అయిల కొమురయ్య అన్నారు. శనివారం ఆయనను ఆలేరులో ప్రేమ సేవా సదనం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే విజయం మనదే అన్నారు. సమాజసేవలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రేమ సేవాసదనం డైరెక్టర్ మహ్మద్ ఖుర్షీద్‌పాషా,బొందుగుల మాజీ సర్పంచ్‌లు ఆకవరం మోహన్ రావు, జూలుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, చింతకింది వెంకటేశ్వర్లు, చొప్పదండి పూర్ణచందర్, సంతోష్, జగదీశ్వర్, వరుష రాములు, పార్థసారధి, శేషగిరిరావు, కరుణాకార్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో కాంగ్రెస్‌కు చల్లమల కృష్ణారెడ్డినే సమర్థుడు

**సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టలోనే సామాజిక న్యాయం ఉంటుందని, పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తుందని మండల కాంగ్రెష్ అధ్యక్షులు ఏపూరి సతీష్ అన్నారు. శనివారం నూతనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన సతీష్‌ను కాంగ్రెస్ గ్రామశాఖల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడాలన్నారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీగా చల్లమల్ల కృష్ణారెడ్డినే సమర్థుడన్నారు. ఈ సమావేశంలో ఎండి.అక్బర్ అలీ, రాసమల్ల యాదయ్య, చిలుకూరి అంజయ్య, సిలివేరు నర్సింహా, గోపాల్, పూలమోని నర్సింహ, రాచకొండ రమేష్, జీలకల మారయ్య, ఐతరాజు చంద్రయ్య, రాపల నర్సింహ, సర్వేలు శంకరయ్య, ఎర్ర వెంకటేశం, ముత్యాలు, మైలారం రాములు, రాచకొండ లింగస్వామి, ఐతగోని సుభాష్, సత్తయ్య, సాయిలు, ఐలయ్య, మానుపాటి సతీష్, షబ్బీర్, సత్యనారాయణ, జక్కిడి చంద్రారెడ్డి, చెక్క నరిసంమా, పిట్ట కృష్ణ, ప్రవీణ్‌రెడ్డి, జక్కర్తి రాజు, సత్తయ్య, చింతకాయల జంగయ్య, ముసాఖాన్, శ్రీశైలం, గోపాల్, వివయ్య, మల్లేశం, విఘ్నేష్, హైమద్, విజయ్, నర్సింహ, చంద్రమౌళి, వంశీ, జున్ను తదితరులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1978–79 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేలనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి పూర్వ గురువులు అయిన దేవదానంను ఘనంగా సత్కరించారు. నాటి చిన్ననాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన బడుగు శ్రీరాములు, కల్లెం అంజిరెడ్డి, కర్నాటి సత్యనారాయణ, చింతల కరుణాకర్‌రెడ్డి, డి.యాదగిరిరెడ్డి, అంబటి ప్రమీల తదితరులున్నారు.



## ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

**బీబీనగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



జుభారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఎయిమ్స్ అభివృద్ధికి రూ.1336 కోట్ల నిధులు మంజూరు చేయడమే కాకుండా వర్చువల్‌గా భవనాల నిర్మాణ సముదాయాలను ప్రారంభించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎయిమ్స్ ఆస్పత్రి ఎదుట ప్రధాని మోడీ చిత్ర పటానికి బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్ అభివృద్ధి కోసం రూ.1336 కోట్లను మంజూరు చేయడం, రానున్న ఏడాదిలో పూర్తి స్థాయిలో ఎయిమ్స్‌లో వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు పాదం వినయ్, బోయపల్లి గోపాల్‌రెడ్డి, ఇంజమూరి ప్రభాకర్, సతీష్ నాయక్, సాయి ప్రసాద్, పాండు, సతీష్, సత్యనారాయణ, శంకర్, సాయి, రవిశంకర్, స్వామి, శ్రీకాంత్ తదితరులున్నారు.

## మాంసాహారం వద్దు..శాకాహారం ముద్దు

**చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

మాంసాహారం వద్దు.. శాఖా ఆహారం ముద్దు అన్న నినాదాలతో చౌటుప్పల్ మున్సిపాలిటీకి తత్వమసి పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వ ర్యంలో శనివారం పిరమిడ్ సభ్యులు ప్లే కార్డులను పట్టుకుని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ స్పిచ్చువల్ సొసైటీ మూవ్ మెంట్ సభ్యుయు పాల్గొని మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే మాంసాహారం మానేసి శాఖా ఆహారులుగా మారాలన్నారు. ప్రతిజి స్వామి సూచన మేరకు ధ్యానం సర్వరోగ నివారణి, ధ్యానం సకల భోగకారిణి అని, మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే మాంసాహారాన్ని వది లేయాలన్నారు. ఈ విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందన్నారు. 159 రోగాలకు మాంసాహారంతోనే వస్తాయని, వీటిని దృష్టిలో పెట్టుకుని మాంసాహారం వద్దు.. శాఖా ఆహారం ముద్దు అంటూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండం పిఎస్ఎస్ఎం ప్రెసిడెంట్ కందాటి మలాలరెడ్డి, కిరణ్, లక్ష్మీ, సత్య రాజేశ్వర్‌బాబు, మల్ల శివకుమార్, డా॥గుండబోయిన రమేష్ యాదవ్, నక్క వెంకటేశం తదితరులున్నారు.

## కెజిబివి ఎస్ఓను సస్పెండ్ చేయాలి

### జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రం

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో మంగళవారంనాడు అర్థరాత్రి 12గంటల తర్వాత ఒక అగాంతకుడు పాఠశాలలోకి చొరబడి విద్యార్థులు నిద్రిస్తున్న గదిలో చొరబడి, విద్యార్థినులకు భయభ్రాంతులకు గురిచేయడం జరిగింది. ఇట్టి విషయం ఇక్కడ ఉన్న వాచ్‌మెన్ పాఠశాల ఎస్ఓకి చెప్పిన స్పందించలేదు. మరుసటి రోజు మధ్యాహ్నం 3గం.లకు పాఠశాలకు రావడం జరిగింది వచ్చిన తర్వాత హడావుడిగా తల్లిదండ్రులను భయాందోళన కలిగించే విధంగా సమాచారం అందించడం జరిగింది. తల్లిదండ్రులు హడావుడిగా ఆరాత్రికి పాఠశాలకు చేరుకొని పాఠశాల సిబ్బందిని ప్రశ్నించి సరైన సమాధానం సరైన భద్రత లేకపోవడంతో తమ పిల్లలను ఇంట్లకు తీసుకోవడం జరిగింది. గతంలో కూడా ఫుడ్ పాయిజన్ జరిగి 10 మంది విద్యార్థినులు అనారోగ్యంపాలైన పై అధికారులకు తెలియపరచకుండా సమస్యను దాచి విద్యార్థులను ఇబ్బంది కలిగేలా చేసింది. పాఠశాల నిర్వహణకు ఇచ్చిన బడ్జెట్, వచ్చినా వాడకుండా ఎలాంటి భద్రతపరమైన చర్యలు, సరైన ఆహారం, వసతులు పిల్లలకు అందించకుండా నిర్లక్ష్యం వహించిన ఎస్ఓని సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి దేవరకొండ ఐక్య విద్యార్థి సంఘం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎండి.ఖదీర్, రమావత్ సేవ నాయక్, రమావత్ లక్ష్మణ్, కొర్ర నాగరాజు నాయక్, మురళి కృష్ణ, కొత్త అఖిల్, కోటేష్, పసుపులేటి శివ, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తరుగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- రైతులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయవద్దు
- గిట్టుబాటు ధరలను సక్రమంగా ఇవ్వాలి
- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి




**హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ రైస్ మిల్లర్స్ తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై రైస్ మిల్లర్స్, రైతులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన పంటను నియమ నిబద్ధతో రైస్‌మిల్లర్స్ కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో, గిట్టుబాటు ధర విషయంలో ఎటువంటి ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. ప్రతి గింజ కూడా మిల్లర్లు కొనుగోలు చేయాల్సిందేనని గ్రేడ్ల పేరుతో ధరలు వ్యత్యాసం చూపించవద్దన్నారు. రైతులు కూడా దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని ప్రతి గింజను హుజూర్‌నగర్ నియోజక వర్గంలోనే కొనుగోలు, అమ్మకాలు చేసుకోవచ్చన్నారు. రైతులు కూడా తొందరపడి పచ్చి వడ్లను కోసి అమ్మే ప్రయత్నం చేయవద్దని, పూర్తిగా ఆరిన ధాన్యాన్ని కోసి అమ్మాలని అన్నారు. ప్రతి గింజను కూడా సిఎం కెసిఆర్ నేతృత్వంలో కొనుగోలు చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం అంటేనే ధాన్యరాశికి పుట్టినిల్లని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే అత్యధిక శాతం వ్యవసాయ రంగంలో ముందుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏం సాధించవచ్చు అన్నవారికి పచ్చని పంటలు, ధాన్యపురాశులే సాక్ష్యమన్నారు. రైతుల సమస్యలను మిల్లర్లకు వివరించడం జరిగిందని, మిల్లర్స్ కూడా స్పందించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ దొంత గాని లక్ష్మమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, హుజూర్‌నగర్ తహసిల్దార్ వజ్రాల జయశ్రీ, సిఐ రామలింగారెడ్డి, పట్టణ ఎస్ఐ కట్ట వెంకటరెడ్డి, పలువురు అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు చేసింది ఏమీ లేదు..

**హుజూర్‌నగర్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది.. చేసింది ఏమీ లేదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. శనివారం సిపిఐ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బిజెపి హటావో, దేశ్ కీ బచావో లో భాగంగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలోని ఏ ఒక్క అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. బయ్యారం ఉక్కు, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పసుపుబోర్డులాంటి విభజన చట్టంలోని విభజన చట్టంలోని హామీలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు అదాని, అంబానీలాంటి వ్యక్తులకు కట్టబెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. తెలంగాణకు కొంగుబంగారమైన బొగ్గు గనులను సింగరేణికి కాకుండా ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టాలని చూస్తుందన్నారు. ఇలాంటి పన్నాగాలను తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని మోడీ గోబ్యాక్ నినాదాలతో ఉద్యమించి తగిన గుణపాఠం నేర్పు తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, యల్లావుల రమేష్, జక్కుల రమేష్, బాదె నర్సయ్య, జక్కుల శ్రీను, కె.లక్ష్మయ్య, బత్తిని

# నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం

- అఖిలపక్ష నేతల హెచ్చరిక

**నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో నిరుపేదలకు ఇండ్లస్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని అఖిలపక్ష నేతలుహెచ్చరించారు. శనివారం నేరేడుచర్లలో నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు 40వరోజు అఖిలపక్ష నేతలు మద్దతు తెలిపిన సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు దీక్షకు మద్దతు తెలుపుతామన్నారు. దీక్షకు మద్దతు తెలిపిన వారిలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, బహుజన్ కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.ఎర్వతాలు, మట్టిమనిషి వేనేపల్లి పాండు రంగారావు, సిపిఐఎంఎల్ రాష్ట్ర నాయకులు నకిరెకంటి చిట్టిబాబు, బహుజన్ సమాజ్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు సాంబశివ గౌడ్, పొలిటికల్ జిల్లా కార్యదర్శి బత్తుల వెంకన్న, ఎల్‌హెచ్‌పిఎస్ బాణోతు భానునాయక్, బహుజన కమ్యూనిస్ట్ జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య, కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాశ్, సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, బిజెపి నాయకులు ఉరిమళ్ల రామూర్తి, టిడిపి నాయకులు ఇంజమూరి వెంకటయ్య, నిరు పేదల సంఘం నాయకులు వాసా పల్లయ్య, సయ్యద్ హుస్సేన్, వాసా కరుణాకర్, ఎస్‌కె.మాలాంబి, కొప్పుల అచ్చమ్మ, తాళ్లూరి దుర్గమ్మ, రెడ్డిపల్లి కోటమ్మ, మారెమ్మ, సైదమ్మ, బుచ్చమ్మ, సోమమ్మ, నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విభజన చట్టంలోని అమలు చేయాలి

**నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు వచ్చిన సందర్భంగా నేరేడుచర్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన సందర్భంగా మాట్లాడుతూ బిజెపి అధికారంలో లేని రోజుల్లో బిసి గణన చేపట్టాలని పార్లమెంట్‌లో పోరాడి నేడు అధికారంలోకి రాగానే ఏకాభిప్రాయ సాధన పేరుతో బిసి జనగణను అటకెక్కించారని, కులగణన చేయకుండా బిసిలను, రిజర్వేషన్లు ఆమోదించకుండా ఎస్టీలను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని, నేటికి అమలు చేయలేదని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు ఎందుకు అన్యాయం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యం, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, అంబటి భిక్షం, రేక ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్

**హుజూర్‌నగర్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం హుజూర్‌నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం హుజూర్‌నగర్‌లో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మండవ మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, పేదలకు సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి అంటే తెలుగుదేశం అనేవిధంగా పని చేసిందన్నారు. రెండురూపాయలకే కిలోబియ్యం, పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేయడం, జనతా వస్త్రాలను అందించడం, తక్కువ ధరకే విద్యుత్ హార్స్‌పవర్ అందించడం, పేదలకు పక్కాభవనాలులాంటి ప్రజా రంజకమైన పాలన అందించి తెలంగాణ అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ కీలకపాత్ర పోషించిందన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో హైద్రాబాద్, సికింద్రాబాద్ మహా నగరాలకు దీటుగా సైబరాబాద్ మహానగరాన్ని నిర్మించి తెలంగాణలో 60శాతం ఆదాయం హైద్రాబాద్‌నుంచి రావడం అభివృద్ధికి కారణమన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సభ్యత్వనమోదు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ

- నల్ల బ్యాడ్జీలతో సిపిఎం నిరసనలు



**మేళ్ళచెరువు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శనివారం సిపిఎం మండలశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీకి వ్యతిరేకంగా ప్రధాన రహదారిపై మండల సిపిఎం శాఖఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ధర్నాలు, రాస్తారోకో, నిరసనలు వ్యక్తం చేశారు. నిరసనలసభలో మండల కార్యదర్శివట్టెపు సైదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి మోడీ అనేక విధాలుగా నష్టం చేకూరుస్తున్నాడని, సింగరేణి బొగ్గు కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతున్నారని, రాష్ట్రంలో ఉన్న కార్మిక కుటుంబాలకు అనేక విధాలుగా నష్టం చేస్తున్నారని, రాష్ట్ర విభజనచట్టం హామీలను అణువంతకూడా అమలు చేయడంలేదని, ఉపాధి హామీ బకాయి నిధులు ఇవ్వడంలేదని, గిరిజనుల రిజర్వేషన్లు తొక్కిపట్టారని, బిసిల కులగణన చేపట్టడం లేదని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో, మెడికల్, నర్సింగ్ కాలేజీల విషయంలో, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయంలో, ఇంకా అనేక ముఖ్య విషయాలలో రాష్ట్రానికి అభివృద్ధి కార్యక్రమాలకు తీవ్రంగా ద్రోహం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమాలలో మండల ముఖ్య నాయకులు జగన్, అశోక్, ఆదినారాయణ, వినోద్, రాజశేఖర్, శ్రీను, సాంబయ్య, వెంకటేశ్వర్లుతోపాటు అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని వాహనసేవలు

**మేళ్ళచెరువు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా వాహనసేవలు, అభిషేకములు, కుంకుమార్చనలు, విష్ణుసహస్రనామ పారాయణములు, హారతులు, దైవనామస్మరణ, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం: బీర్ల ఐలయ్య

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలంలో మూడవ రోజు కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ హాత్‌సే హాత్ జోడో యాత్ర శనివారం మాధపూర్, చిన్న లక్ష్మాపూర్, నాగాయపల్లి, నాగాయపల్లి తండా గ్రామంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్త్రీ చేస్తూ, శేవింగ్ చేస్తూ, దర్జీ బట్టలు కుడుతూ, దోశలు వేస్తూ విన్నూత రీతిలో యాత్ర కొనసాగించారు. ఈరకంగా ప్రజలకి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసాలను తెలిపారు. ఈ ఎన్నికల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య గెలుపు ఖాయమని ప్రజలు హామీ ఇస్తున్నారని, ప్రజలకు మంచి చేసే నాయకుడు కావాలని, ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అలాంటి నాయకుడు నియోజకవర్గంలో ఉన్నాడని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. నేను నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తానని అన్నారు. యాత్రలో భాగంగా కెవుల తండాలో బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ని



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ప్రతిభ రాజేష్, మోహన్ బాబు, మండల మహిళా అధ్యక్షురాలు అయినల చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోమొల వెంకటేశం, నాయకులు, 500 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదర్‌థెరిసా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఔదార్యం

## -పాలడుగు రైతు సంఘానికి స్వంత భవన నిర్మాణానికి హామీ ప్రకటన

మోత్కూర్ ప్రభాతవార్త:

పాలడుగు గ్రామ మచ్చగిరి రైతు సంఘం వారి ఆధ్వర్యంలో శనివారం రైతు వ్యవసాయ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించిన మధర్ థెరిసా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా డైరెక్టర్ ఫాదర్ జూలియస్. రానున్న రోజుల్లో మానవ ఆరోగ్యాలపై దృష్టి పెట్టి, కలుషిత ఆహార పదార్థాలను నిరోదించేందుకు ప్రతి ఒక్కరూ నాణ్యమైన పౌష్టిక పప్పు దినుసుల ఆహార పంటలను పండించాలని, పంట మార్పిడి ఖచ్చితంగా చేసుకొంటే రైతులు అధిక దిగుబడులు పొందొచ్చని తెలిపారు. అదేవిధంగా గ్రామ రైతు సంఘనికి స్వంత భవన నిర్మాణ ఖర్చులను తమ మధర్ థెరిసా సంస్థ ద్వారా కట్టించి ఇస్తామని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధర్ థెరిసా సంస్థ ప్రతినిధి రాజు, గ్రామ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, రైతు కోఆర్డినేటర్



సింగిరెడ్డి నర్సింహ్మారెడ్డి, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, సంఘం సీఈఓ నర్సింహ్మాచారి, డైరెక్టర్లు అంతటి వెంకటయ్య, భూపాలరెడ్డి, యాస మాధవి, మాజీ ఎంపీటీసీ కొంపెల్లి లలిత, కొసన ఉప్పలయ్య, ముక్కెర్ల నర్సయ్య, బొడిగే మచ్చగిరి, శివరాత్రి ఇద్దయ్య, బొడిగే రమేష్, మర్రిపెల్లి ఉప్పేష్ తదితర రైతు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కౌలు రైతులతో సహా రూ.10వేల ప్రభుత్వ సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని బొందుగుల గ్రామంలో అకాల వర్షాల వడగళ్ల వాన వల్ల నష్టపోయిన పంటలను ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి శనివారం వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అకాల వర్షాలు కారణంగా అనేక పంటల రైతులు నష్టపోయారని అన్నారు. రైతులకు ఈసారి పెట్టుబడి కూడా చాలా ఎక్కువ అయింది అన్నారు. గతంలో కూడా నారు పోసఉకోవడం వల్ల చిన్న చిన్న రోగాలు వస్తున్నాయని కనిపెట్టి వాటికి కావాల్సిన మందులు వేయడం వల్ల పంట చాలా బాగా వచ్చింది అన్నారు. పంట చేతికి వచ్చే సరికి ప్రకృతి విపత్తు వడగండ్ల వాన పెద్ద పెద్ద రాళ్లు పడడం వల్ల పంటలు పనికి రాకుండా పోయాయన్నారు. పశువులకు తినే గడ్డికి కూడా పనికి రాకుండా పోయింది అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయం చేద్దామని మాట ఇచ్చారని అన్నారు. వారి గొప్ప మనసుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు పసలు భీమా యోజన పథకం కింద రైతులు అప్పు తెచ్చుకునేందుకు బ్యాంకుకు వెళ్లేత వారికి తెలియకుండా అసలు యువజన భీమ కింద ఇన్సూరెన్స్ కట్టేవారు. అయినప్పటికీ కూడా ఈ రోజు ఈ పంట నష్టం అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఏరోజు ఇవ్వలేదు అన్నారు. ఈ తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్‌కి సాధ్యమైంది అన్నారు. ఈ వడగండ్ల వాన వాళ్ల నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.10వేలు ఇస్తాము అని ప్రకటించినందుకు సీఎం కేసీఆర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విఫ్ సునీత వ్యవసాయ అధికారులు అందరూ కూడా పలు గ్రామాల్లో రైతుల వివరాలు అడిగి నమోదు చేసుకుంటారు అన్నారు. ఈ వడగండలన వాన



వల్ల నష్టపోయిన రైతుల పేర్లు సోమవారంలోపు ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుంది. పంపించిన దాని ప్రకారం ఎకరానికి రూ.10వేలు అందుతాయి అన్నారు. చాలా మంది కౌలు రైతులు ఉన్నారు. కాబట్టి పంట పండించిన కౌలు రైతుల భయపడాల్సిన అవసం లేదు అన్నారు. భూమి యజమాని ఉంటే వారి పాసుబుక్కు నమోదు చేసుకొని కౌలు రైతు పాస్ బుక్ నమోదు చేసి కౌలు రైతులకే ఎకరానికి రూ.10వేలు చొప్పున అందుతాయి అన్నారు. వారితో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు. శనివారం ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేంద్రరెడ్డి పంట నష్టం పరిశీలన సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడీఏ పద్మావతి మాట్లాడుతూ.. వరి, మామిడి, సపోటా పంటలు నష్టం జరిగినట్లు అంచనా వేసినట్లు తెలిపారు. రైతుల వారీగా వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ బాల్ద సిద్ధులు, ఆత్మ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ పద్మావతి, ఏఈఓ ప్రిణీత, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రాం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి - ఎంహెచ్‌డి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

జాతికి దిక్ సూచిలా సేవలందించిన అనేక మంది విగ్రహాలను ఏర్పాటు చేసిన ట్యాంక్ బండ్ పై భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేదక్కర్ పక్కనే డా॥ బాబు జగ్జీవన్ రాం 125 ఫీట్ల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గకరణను వెంటనే చేపటట్టాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు విషయంలో సరైన లబ్దిదారులకే అందే విధంగా చూడాలని



అన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చింత లక్ష్మణ్,సిరిపంగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఉత్సవ కమిటి వైస్ చైర్మన్‌గా మోదీరాందేవ్

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటి వైస్ చైర్మన్‌గా నార్కట్‌పల్లి మండలానికి చెందిన పల్లగొర్ల మోదీరాందేవ్‌ను నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసింది.తనను నమ్మి ఇంత బాధ్యతను అప్పుజెప్పిన ఎంపి ఆర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా విద్యార్థుల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న గుర్తింపునిస్తూ అప్పగించిన వైస్ చైర్మన్ బాధ్యతలను పూర్తి నిబద్ధతతో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.వైస్ చైర్మన్‌గా ఎన్నికైన మోదీరాందేవ్‌ను ఆర్ కృష్ణయ్య ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో బిసి ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్ యాదవ్, బిసి సంఘం కన్వీనర్ లాల్ కృష్ణ, పూలే కమిటి చైర్మన్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లాపెళ్ళి అంజి,సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ళ సతీష్, శ్రీకాంత్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అధ్యక్షునిగా జెరిపోతుల భరత్

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మండలానికి చెందిన జెరిపోతుల భరత్‌ను నియమిస్తూ శనివారం భువనగిరి పార్లమెంటు సభ్యులు టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.శనివారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈమేరకు నియామక పత్రాన్ని అందజేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో వడ్డె భూపాల్ రరెడ్డి, గణేష్,కొండపాక గూడెం సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్, వల్కి శంకర్, మల్లేష్, యానాల రాంరెడ్డి,గడుసు శశిధర్ రెడ్డి, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కోసం సొంత నిధులు అందజేసిన కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



మండల ప్రజల అవసరాలకు ఎల్లవేళలా నేనున్నాను అంటూ ముందుకు వచ్చే జనహృదయనేత భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తన స్వగ్రామం బ్రాహ్మణ వెల్లెంల మరియు కొండపాక గూడెం ప్రజల విజ్ఞప్తి మేరకు ఇరు గ్రామాలను కలుపుతూ మెటల్ రోడ్డు నిర్మాణానికి తన సొంత నిధులు ఐదు లక్షల రూపాయలను శనివారం అందజేశారు.తమ విజ్ఞప్తికి స్పందించి సహకరించిన కోమటిరెడ్డికి ఇరు గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, కొండపాక గూడెం సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్, వల్కి శంకర్, మల్లేష్, యానాల రాంరెడ్డి,గడుసు శశిధర్ రెడ్డి, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వర్ధమానుకోటలో విద్యా, వైద్య, ఆరోగ్యంపై పోషకాహారంపై సర్వే

*నాగారం 08 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో ఐడి ఇన్ఫైడ్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో భాగంగా శనివారం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక గణాంక శాఖ సంచాలకులు దయానంద పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెపిఐకి ఫార్మసిస్ట్ ఇండికేటర్స్ టీం గ్రామాలలో ఎంపిక కాబడిన కుటుంబాలను కెపిఐ సర్వేయర్ టీం ఇంటింటికి వెళ్లి సర్వే సీటో కలెక్షన్ యాప్‌లో పొందుపరుస్తారని అన్నారు. ఒక వ్యక్తి తన జీవన విధానంలో వృత్తి చేయు పనుల్లో భాగంగా ప్రతి పౌరునికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అందకపోతే ఇలాంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయన వెంట డిప్యూటీ డైరెక్టర్ శివకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరమణ, జిల్లా ప్రణాళిక అధికారి



వెంకటేశ్వర్లు, ఉప గణాంక అధికారులు చింతమల్ల రమేష్, కిషన్, లింగయ్య, ప్రవీణ్, సర్పంచ్ బోయిన్ శోభ లింగమల్లు, కెపిఐ సర్వే టీం బృందం పాల్గొన్నారు.

# విద్యుత్ విజిలెన్స్ బృందం తనిఖీ

*నాగారం 08 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శనివారం సూర్యాపేట, తుంగతుర్తి, నాగారం సబ్ డివిజన్ పరిధిలోని డిఈ, ఏఈలు 15 టీంలు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ డిఈ భీమనాయక్ మాట్లాడుతూ 620 విద్యుత్ కనెక్షన్ల తనిఖీలలో భాగంగా పరిశీలించగా వివిధ అభివృద్ధి కేటగిరి విభాగంలో 45 కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు. గృహోపకరణ, వ్యవసాయం, వ్యాపారం రంగాలలో విద్యుత్ కనెక్షన్ లేనివారు త్వరగా నూతన కనెక్షన్లు మంజూరు చేసుకోవాలని సూచించారు. లేని పక్షంలో విద్యుత్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ వినియోగదారులు శాఖ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డిఈ రవి నాగేంద్రకుమార్, శ్రీనివాస్, అరుణ్‌కాంత్, నజీర్, లైన్‌మెన్, ఫోర్‌మెన్లు, కృష్ణారావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో బలగం సినిమా ప్రదర్శన -ఇంటింటికి చీరల పంపిణీ

*వలిగొండ ప్రభాతవార్త:*

మండలంలోని నాగారం గ్రామంలో శనివారం బలగం సినిమా ప్రదర్శనతోపాటు ఇంటింటికి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన మంచికంటి జగన్, శోభ జన్మదినం సందర్భంగా మంచికంటి యాదగిరి స్వరాజలక్ష్మి జ్ఞాపకార్థం బలగం సినిమాను స్థానిక కొట మైసమ్మ వద్ద ప్రదర్శించడం జరిగింది. అనంతరం ఇంటికో చీరను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంచికంటి జగన్ మాట్లాడుతూ.. పుట్టిన ఊరిని, కన్నతల్లి దండ్రులను, మరువ వద్దు అన్న ప్రేమతో ఈ కార్యక్రమంలో చేయడం నిర్వహించడం జరిగిందని, బలగం సినిమా చూసి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, బలగం సినిమా చూస్తే బంధలు గుర్తుకు వచ్చి ప్రేమానురాగాలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సనంచ్ తీగల కృష్ణయ్య, ఎంపీటీసీ బెలిదే సునిత నాగేశ్వర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులన బర్ల నాగర్జున, ఎండీ.సలీం, కరీం, చందు, నవీన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపురం మండలం కోసం 242వ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు

*రాజాపేట ప్రభాతవార్త:*



మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంతగ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శనివారం 242వ రోజు చుట్టు ఉన్న గ్రామ ప్రజల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. గంజిపాండు చల్లురిచిన్న పోచయ్య, ఎలగందుల శ్రీనివాస్, శ్యామలబాస్కర్, సిసశ్రీపతి, నేరాళ్ల భద్రయ్య, కలకుంట్ల కొమురయ్య, గోళికిరణ్ బొమ్మనరేష్ బల్లనరహరి కటకం నగేష్, గోట్టి పాముల శ్రీనివాస్, కటకం గణేష్, గుర్రం సిద్దిరాములు, గొరైం కలసత్తయ్య, కుందనపల్లి రాజు, లెల్లెపతి పాపిరెడ్డి, బందెల యదగిరి, ఎదునూరి ప్రభాకర్, లెల్లపాటి నర్సిరెడ్డి, ఎస్‌కే.హుసేన్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటె లక్ష్యంగా దీక్షలో అన్ని గ్రామాల (జెఏసీ)అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

*మోత్కూర్ ప్రభాతవార్త:*

గత 15 రోజుల నుండి వరి చేను చేసుకొని గవర్నమెంట్ మార్కెట్ ఐకేపీ సెంటర్లు కొనుగోలు చేయనందున ప్రైవేటు వ్యాపారస్తుల్ని ఆశ్రయించవలసి వస్తుందని, ఆ వ్యాపారస్తులు ఇష్టం వచ్చిన ధరలకు కొనుగోలు చేస్తున్నారని,అందువల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం రైతులు 50% అమ్మిన తర్వాత ఐకేపీ సెంటర్లు ప్రారంభిస్తున్నారని, అందువల్ల రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని, కావున ఐకేపీ మార్కెట్ ద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు వరి ధాన్యం, పండ్లతోటలు ఇతర వాణిజ్య పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల కార్యదర్శి అన్నపు వెంకట్, మోత్కూరు పట్టణ కార్యదర్శి, పుల్కారం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై రాఘవేందర్ గౌడ్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బోయిని వీరయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు బోయిని సత్తయ్య సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం స్థానిక ఎస్సై రాఘవేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవికాలంలో చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసాలమర్రి గ్రామసర్పంచ్ పోగుల ఆంజనేయులు, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, గుండెబోయిన రమేష్, బలరాం, బండారి యాదగిరి, అరిగే మైపాల్, మోతీరాం, ఆకుల భాస్కర్, బోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పడాల శ్రీనివాస్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామానికి చెందిన కొండాపురం నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ శనివారం రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని, దాసరి చిన్న గురవయ్య 45 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి సురేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు పొంగల అడవయ్య, నాయకులు దాసరి గురువయ్య, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ తరలిన బిజేపీ శ్రేణులు

*మోత్కూర్ ప్రభాతవార్త:*

సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహిరంగ సభకు అధిక సంఖ్యలో మోత్కూర్ నుండి తరలివెళ్లడం జరిగింది. ఈ సభకు హైద రాబాదుకు వెళ్లిన వారిలో బిజేపీ



జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, బీజేపీ మోత్కూరు మున్సిపల్ శాఖ అధ్యక్షులు భయ్యని రాజు, నాయకులు దొంతి నరసింహారెడ్డి, పోచం సోమయ్య, సజ్జనం మనోహర్, జక్కు మోహన్‌రెడ్డి మామిదాల యాకేష్, టంగుటూరి వెంకన్న, సొల్లేటి నరేష్, నల్ల మాసిరెడ్డి, చేకూరి మల్లేష్, రాములు, సింహాద్రి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# బలగం శ్రీనివాస్ సింగర్స్‌కు స్వాగతం

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



బలగం సినిమా నటీనటులు, సింగర్స్ మొగిలయ్య కొమురమ్మలు తిరుమలగిరి నుండి వెళ్తుండగా వీరికి ఆత్మీయ స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో తెలంగాణ సాంస్కృతిక సారధి గాయకులు పాలకుర్తి శ్రీకాంత్‌గౌడ్, దేశగాని శ్రీనివాస్, పిపిఎస్ డైరెక్టర్ కృష్ణనాయక్, మోడెపు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సభకు తరలివెళ్లిన బిజెపి నాయకులు



*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*

హైదరాబాద్‌లో ప్రధాని మోడీ పర్యటన, వందే భారత్ రైలు ప్రారంభ కార్యక్రమానికి తిరుమలగిరి మండలం నుండి బిజెపి కార్యకర్తలు, నాయకులు చలో పరేడ్ గ్రౌండ్‌కు శనివారం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బంగారు స్వామి, దీనదయాల్, యాదగిరి, కొండయ్య, యాదవరెడ్డి, సుభాష్‌రెడ్డి, సోమిరెడ్డి, సంతోష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# మహిళల కోసం ప్రత్యేక పొదుపు పథకం

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



ఆజాదిక అమృత మహోత్సవంలో భాగంగా మహిళలకు మరియు బాలికల కోసం 2025 మార్చి వరకు రెండేళ్ల కాల పరిమితితో కేంద్రం మహిళ సమ్మాన్ పొదుపు పథకం అమలు చేస్తుందని సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ తపాలా అధికారి గౌని సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద డబ్బులు పొదుపు చేసుకున్న వారికి 7.5 శాతం వడ్డీ వస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం కింద గరిష్టంగా రెండు లక్షల వరకు మాత్రమే డిపాజిట్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కోమటిరెడ్డికి ఘన స్వాగతం

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

నల్లగొండ పట్టణ కేంద్రంలో "బలగం" చిత్రయునిట్‌కు పౌర సన్మానం కార్యక్రమానికి వెళుతున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వివేరా హోటల్ వద్ద మండల కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు, శాలువాలతో మరియు పుష్పగుచ్ఛాలతో ఆయనను ఘణంగా సనా ్మనించారు.అనంతరం నార్కట్‌పల్లి నుండి నల్లగొండ సన్మానం కార్యస్థలం వరకు బైక్ ర్యాలీ ద్వారా తరలి వెళ్ళారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్,రామన్నపేట మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, చిట్యాల మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, కట్టంగూరు అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య గౌడ్,కేతేపల్లి అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, కేతేపల్లి సింగిల్ విండో చైర్మన్ బోళ్ళ వెంకట్ రెడ్డి,ఎంపిపి



పెరుమాళ్ళ శేఖర్, నకిరేకల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మాజి ఎంపిపి రెడ్డిపల్లి సాగర్, పార్టీ జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి గౌడ్, సనియర్ నాయకులు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి, చెరుకు యాదగిరి, వెంకటేశ్, ఎం.డి.యూసుఫ్, మహిళా యూత్ నాయకులు దేవిక, దీకొండ ధనమ్మ,కృష్ణయ్య తదితర మండల, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ ర్రాష కో ఆర్డినేటర్‌గా జూకంటి ప్రవీణ్‌కుమార్

రాజాపేట ప్రభాతవార్త:



సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఈనెల 11న రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బీసీ ఉద్యమకారుడు జూకంటి ప్రవీణ్‌కుమార్‌ను నియమిస్తూ శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పూలే కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నియమితులైన జూకంటి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా బీసీ ఉద్యమంతో మమేకమై విద్యార్థి సంఘం నేతగా, బీసీ సంక్షేమ సంఘం నేతగా, బీసీల హక్కుల కోసం రాజీ లేకుండా ఉద్యమిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవాల కిమటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పూలే ఆలోచన విధానాలు, భావజాల వ్యాప్తి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రవీణ్‌కుమార్ నియామకం పట్ల బీసీ సమాజం, బహుజన సమాజం, అఖిలపక్ష ప్రజాసంఘాలు వ్యక్తం చేశాయి.

# భవన నిర్మాణ కార్మికుడు మృతి

చండూరు,8ఏప్రిల్,ప్రభాతవార్త:



గత రెండు రోజుల క్రితం నారబత్తుల సైదాచారి అనే భవన నిర్మాణ కార్మికుడు మిద్దె పైకప్పు నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పైనుండి కిందపడ్డాడు.తలకు బలమైన గాయాలు అవడంతో కుటుంబ సభ్యులు నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా పరిస్థితితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా సైదాచారి శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. సైదాచారికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. చండూరు పోలీసులు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సిఐ




చండూరు,8ఏప్రిల్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపల్ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం స్థానిక సిఐ అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో బాటసారులకు, ప్రజలకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. చిలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ,మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, సభ్యులు కుంభం సత్యనారాయణ గౌడ్, కొత్తపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎప్రిల్ 11ను ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలి

దేవరకొండ,8ఏప్రిల్, ప్రభాతవార్త:

మహాత్మాజ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఎప్రిల్ 11ను ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని బిసి పొలిటికల్ యువజన జెఏసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక ఉధ్యమ పితామహుడు , భావితరాలకు నిత్య స్పూర్తి దాయకంగా నిలిచి చివరివరకు త్యాగం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మాజ్యోతి బాపూలే అని అయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ,బిసి మైనార్టీ బహుజన కులాలన్ని ఎప్రిల్ 11వ తేదీన పూలే జయంతి ఘనంగా నిర్వహించాలని కోరారు.

# నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం

శాలిగౌరారం 08 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిఎంఆర్ ఫంక్షన్‌హాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

శాలిగౌరారం 08 ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ దాత సహకారంతో వారి తండ్రి యంగలి అంజయ్య జ్ఞాపకార్థం మండలంలోని పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు రాసే 322 మంది విద్యార్థులకు నాలుగవ రోజు శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు రామడుగు వెంకట్రామశర్మ, డెంకల సత్యనారాయణ, మారం వేణుగోపాల్‌రెడ్డి, చిర్రబోయిన శ్రీనివాసులు, బల్లెం ప్రణయ తరంగ్, చిర్రబోయిన రమేష్, వావిలాల రామలింగయ్య శర్మ, గుండ్ల రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల నిరసన దీక్షను జయప్రదం చేయండి

తిరుమలగిరి 08 ప్రభాతవార్త



ప్రభుత్వ పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన దీక్షను జయప్రదం చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలశాఖఅధ్యక్షులు జి.సుదర్శన్‌రావు, కార్యదర్శి బి.నర్సయ్య కోరారు. శనివారం ఆ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యాన్ని అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో పెన్షనర్లకు ఉచితంగా అందించాలని పెండింగ్‌లో ఉన్న మూడు డిఆర్‌లు వేంటనే మంజూరు చేయాలని ప్రతి నెల మొదటి తేదినే పెన్షన్లు ఖాతాలో వేయాలని పెన్షన్ కమ్యూటేషన్ 15 నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని అడిషనల్ క్వాంటం 65 సంవత్సరాలకు వర్తింజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరి మందడి పద్మారెడ్డి, అసోషియేట్ ప్రెసిడెంట్ మద్దూరి రాములు, ఉపాధ్యక్షులు వంగాల నర్సయ్య, జిల్లా కౌన్సిలర్లు కాకి వెంకట్‌రెడ్డి, కందుకూరి కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శి జయపాల్‌రెడ్డి, ఎం.వెంకటయ్య, కె.దామోదరచారి, కె.రాంరెడ్డి, సిహెచ్.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణయ్యకు నివాళులు అర్పించిన వేముల

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన పుల్లెంల కృష్ణయ్య దశదిన కర్మకు హాజరయిన మాజి శాసన సభ్యులు వేముల వీరేశం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట పుల్లెంల అచ్చాలు గౌడ్, సిద్దగోని స్వామి గౌడ్,దూదిమెట్ల సత్తయ్య, కల్లూరి యాదగిరి, సట్టు సత్తయ్య, జెనిగె కనకయ్య, వేముల నర్సింహ్మా, గడ్డం పశుపతి, బింగి కొండయ్య, రవి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల పరిశీలన

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



పతవ తరగది వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్న మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా పరిశలించి ఏర్పాట్లను సమక్షించారు.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని సిబ్బందిని సూచించారు.

# కృష్ణయ్యకు ఘన నివాళులు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు పుల్లెంల కృష్ణయ్య గౌడ్ దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు జిల్లా ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు నార్కట్‌పల్లి ఎంపిటిసి-3 పాశం శ్రీనివాస్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు.ఆయన వెంట ఎంపిటిసి -2 పుల్లెంల ముత్తయ్య గౌడ్, పుల్లెంల లింగయ్య గౌడ్, జిల్లా నాయకులు వడ్డెగోని నర్సింహ్మా గౌడ్, వడ్డెగోని రామలింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనికి పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలి

చింతపల్లి,8ఏప్రిల్, ప్రభాతవార్త:

ఈ నెల 15నచింతపల్లి మండల ఆత్మీయ సమ్మేళన నిర్వహిస్తున్నట్లు దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. శనివారం సాయి సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనికి పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది జరుగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని కితాబిచ్చారు. ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ శ్రేణుల్లో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్ర స్థాయిలో ముందుకు తీసుకెళ్లడానికి బిఆర్ఎస్ కార్యకర్త ప్రధాన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోచింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, మాజి మండల పార్టీ అధ్యక్షుడు నట్వ గిరిధర్ , నాయకులు ఉజ్జిని కిషన్‌రావు,



ప్రచార కార్యదర్శి విజమూరి రవి, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, మనార్టీ అధ్యక్షుడు చాంద్‌పాషా, రైతు విభాగం మండల అధ్యక్షుడు మద్రు రామారావు, మహిళ మండల అధ్యక్షురాలు పున్రెడ్డి సుమతిరెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, యూత్ అధ్యక్షులు ఉజ్జి నర్సింహారావు, ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ,ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వాయిలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి అభిమానుల కార్యాలయంను సందర్శించిన బిఆర్ఎస్ రాష్ట నాయకులు పాశం గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై అధికారులు దృష్టి సారించాలని గత ఉప ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటిని అధికారులు ఎప్పటికప్పుడు నాయకులు దృష్టికి తీసుకెళ్తూ వాటిని పరిష్కరించి మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పాల్వాయి గ్రామపంచాయితీలో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అభిమాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోనే కాదు దేశంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ పెద్ద పార్టీగా వ్యాప్తి చెందుతుందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలైన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, ఉచిత కరెంటు, రైతు భీమా, రైతుబంధు, వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్ళి బిఆర్ఎస్ బలోపేతానికి సైనికులుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు



వెంకటాపురం అచ్చాలు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బైరెడ్డి సత్యనారాయణ, నల్ల శ్రీరాములు, వార్డు మెంబర్ బొడ్డుపల్లి నరసింహ, కట్టబోయిన హేమలత యాదయ్య, బొడ్డుపల్లి రాంబాబు, వెంకటాపురం విష్ణు, లింగయ్య, వెంకటాపురం కొండల్, గోగు రమేష్, బొడ్డుపల్లి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొర్లపహాడ్ వాసికి డాక్టరేట్

## దేవరకొండ పవిత్రకు డాక్టరేట్ ప్రధానం

కేతేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగంలో పరిశోధకురాలుగా పనిచేస్తున్న కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన దేవరకొండ పవిత్రకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయ అధనపు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ సి.పి వర్ధిని ప్రకటించారు. కోలియస్ బార్బటస్ అను మొక్కలో రొమ్ము క్యాన్సర్‌ని నయం చేసే ఔషద గుణాలున్నాయని ప్రొఫెసర్ నిర్మాలా బాబు రావు మరియు ప్రొఫెసర్ రోజారాణిలు పర్యవేక్షణలో దేవరకొండ పవిత్ర పరిశోధన పూర్తి చేసారు. ఆమె తన పాఠశాల విద్యా టేకుమట్ల ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్, డిగ్రీ సూర్యాపేట ప్రభుత్వ కళాశాల పి.జి, పిహెచ్‌డి ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె భర్త దేవరకొండ రవి, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, సన్నిహితులు ప్రొఫెసర్లు, పరిశోధకులు ఆమెను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

అర్వపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

ఏప్రిల్ 14న భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు దిశ గ్రామీణ అభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. బారత రాజ్యాంగ రచన అంబేద్కర్ కృషి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని వి ద్యార్థులకు దిశ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ గొల్ల బోయిన అంబేద్కర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రబారతిలో బహుమతి ప్రధానోత్స వం చేయబడును అని తెలిపారు. ఈ సందర్భంగా దిశ మండల కన్వీనర్ దడిపెల్లి వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి వ్యాసరచన పోటీలు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జిల్లా ప్రసాద్, తబిత, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి బహిరంగ సభకు భారీగా తరలి వెళ్ళిన కార్యకర్తలు

నకిరేకల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



బిజెపి నకిరేకల్ పట్టణశాఖ ఆధ్వర్యంలో శనివారం పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధానమంత్రి బహిరంగ సభకు పెద్ద ఎత్తున నకిరేకల్ మున్సిపాలిటీ నుండి తరలిపోవడం జరిగింది. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్ల శ్రీనుగౌడ్, గుడుగుంట్ల సాయన్న, మైలశ్రీనివాస్, అప్పం అంజయ్య, నారగోని వెంకటేశ్వర్లు, గుర్రం నాగచంద్రు, పెండెం చంద్రమోహన్, చినేని జానీ, నడికుడి నవీన్, జల వెంకన్న, రవి, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మోది సభకు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు

చింతపల్లి,8ఏప్రిల్, ప్రభాతవార్త:



బిజెపి తలపెట్టిన విజయ్ సంకల్ప్ మోది బహిరంగ సభకు చింతపల్లి మండల బిజెపి శ్రేణులు తరలివెళ్లారు. తెలంగాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన,శ్రీకారం పూర్తయిన ప్రాజెక్టులను జాతికి అంకితం చేయడం కోసం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో భారతీయ జనతాపార్టీ విచ్చేస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోడి బహిరంగ సభకు శనివారం బిజెపి చింతపల్లి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బిజెపి నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంగులాల్ నాయక్, కేందేల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# పల్లేటి కుమార్ మృతి బాధాకరం

చింతపల్లి,8ఏప్రిల్, ప్రభాతవార్త:



చింతపల్లి మండలం హరిజనాపురం గ్రామానికి చెందిన పల్లేటి కుమార్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటొరెడ్డి అన్నారు. శనివారం హరిజనాపురం గ్రామంలో కుమార్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ప్రచార కార్యదర్శి విజమూరి రవి,నాయకులు సిమర్ల శ్రీనుయాదవ్, ఆరెకంటి మురళి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులు, రామకృష్ణ, సర్పంచ్ దామెర సత్యవతి,శంకర్ తదితరులు ఉన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలం బ్రాహ్మణగూడెం గ్రామంలో సిసి రోడ్డు పనులను ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము, ముఖ్యమంత్రి కేసిఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గ్రామ పంచాయితీలకు అధిక నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, వైస్ ఎంపిపి వజ్జరామేశ్వరి ధనుంజయ, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, సర్పంచ్‌లు బద్రి యాదయ్య, బొమ్ము బాల మల్లయ్య, మండల సీనియర్ నాయకులు మేకల వెంకటొరెడ్డి, కొండ్రపల్లి గిరి, ఉపసర్పంచ్ కట్టెబోయిన విజయ్, వార్డు మెంబర్లు నరసింహారావు, వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని మోడీకి తెలంగాణలో తిరిగే హక్కు లేదు

*నకిరేకల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో నేడు మోడి పర్యటనను వ్యతిరేఖిస్తూ నకిరేకల్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలంలో అన్ని రకాల వస్తువులపై ధరలు విపరీతంగా పెంచి వీపరీతమైన ఆర్థిక భారాలను పేదవారి నడ్డి విరిచే విధంగా ధరలు పెంచారని సామాన్య ప్రజలు జీవించి లేని విధంగా ధరలు పెంచారు. మరోవైపు ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు కారు చౌకగా అమ్ముతూ కార్మికులను కర్షకులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. తెలంగాణకు చేసిన వాగ్దానాలను రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు వాటాలను కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా నిరాకరిస్తుంది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, మాజీ ఎంపిపి మర్రి వెంకటయ్య, పార్టీ సీనియర్



నాయకులు బచ్చుపల్లి ప్రకాశ్‌రావు, యానాల కృష్ణారెడ్డి, టౌన్ కమిటి సభ్యులు వంటెపాక కృష్ణ, మర్రి బక్కయ్య, ఆదిమల్ల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నాపై అవినీతి పూజ చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి

*ఆత్మకూర్‌ఎస్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: 27*

ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఎక్కడైనా ఎలాంటి అవినీతి జరిగినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటామని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మండల పరిధిలోని నిమ్మికల్ దండు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజలకు సేవలు చేసినందుకు స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసుకుని ప్రజలకు ఏ విధమైన అవసరాలు ఉన్న తన వంతు సహకారాన్ని అందిస్తూ ఎలాంటి అక్రమాలకు అవినీతికి తావివ్వకుండా ప్రజాసేవలో ఉన్నానని నాపై సంకినేని వెంకటేశ్వరరావు చేసిన ఆరోపణ తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. నా తండ్రి వైద్యులుగా నా అన్న ఎన్నారైగా పని చేసుకుంటున్నారని, నేను ఇంజనీరింగ్ ప్రజలకు సేవ చేయాలని నియోజకవర్గంలో నా ఆత్మీయులు కలిసి ప్రజలకు సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. నాపై చేసిన ఆరోపణలు నిరూపించుకునేందుకు దండు



మైసమ్మ వద్ద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి విమర్శలు చేసినట్లయితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిలుకల గోపాల్‌రెడ్డి, నామ ప్రవీణ్, షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, గట్టు శ్రీనివాస్, దండ అరవింద్‌రెడ్డి, లక్ష్మీనర్సు, స్వామి నాయుడు, ఉపేందర్, బిచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంతోనే బిఆర్ఎస్‌లో చేరికలు

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,8ఎప్రిల్, ప్రభాతవార్త:*

దేశంలో ఎక్కడా లేనివిదంగా సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలు చూసి వివద పార్టీల నుండి ప్రజా ప్రతినిధులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన బిజెపి మోర్చా మండల అధ్యక్షులు లింగంతోపాటు ఆ పార్టీకి చెందిన 30మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా బిఆర్ఎస్ వైపు ఉన్నారని, ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బిఆర్ఎస్‌కు ఎదురు లేదన్నారు. అభివృద్ధి సంక్షేమంతో ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతున్నారని అన్నారు.పార్టీని నమ్ముకుని వచ్చినవారికి అండగా ఉంటామని అన్నారు.కొత్త పాత తేడాలేకుంగా నాయకులు కలిసి కట్టుగా



ముందుకు సాగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్, జెడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగందర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్,వస్కుల కాశయ్య, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,శ్రవణ్ ఉన్నారు.

# వాగ్దానాలను మరిచిన మోడి గోబ్యాక్

## ....నల్లజెండాలతో సిపిఐఎం నిరసన

*దేవరకొండ,8ఎప్రిల్, ప్రభాతవార్త:*

గత 9 సంవత్సరాలలో ఇచ్చిన వాగ్దానాలను,హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా రాష్ట్రానికి వస్తున్న మోడి రాకను నిరసిస్తూ సిపిఐఎం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని జడ్చర్ల జాతీయ రహదారిపై నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. మోడి గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ ప్రధాని మోడి గతంలో ఇచ్చిన హామిలలో ఏ ఒక్కటి నేటికి నెరవేర్చలేదని అన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి నిధులు, ఎన్‌టిపిసి విద్యుత్ కేంద్రం ఏర్పాటు, గిరిజన యూనివర్సిటీ వంటి తదితర హామిలుఏ ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. ఆంధ్రాలో పోలవరానికి జాతీయ హోదా ఇచ్చినట్లు తెలంగాణలో ఏదైనా సాగునీటి ప్రాజెక్టుకు ఇవ్వాలన్నారు. అబద్దాలకోరు మోడి ఇప్పటికైనా గతంలో ఇచ్చిన



హామిలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐఎం మండల కమిటి సభ్యులు బిజిలి లింగయ్య,ఎండి.రహీం, నల్ల శ్రీను,బడిగ వెంకటేష్, కుంభంపాటి ఆంజనేయులు, నరసింహ, నల్ల రామస్వామి, మద్దిమడుగు ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సయ్యకు నివాళులు

*అర్వపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*



అర్వపల్లి గ్రామానికి చెందిన పులిచెర్ల పెద్ద నర్సయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన భౌతికాయానికి జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ పూలమాల వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షులు కడారి నరేష్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, నాయకులు పులిచెర్ల ప్రభు, నోముల ఎల్లప్ప, దావుల నవీన్, పులిచెర్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు సైదాచారికి ఆర్ధిక సహాయం

*చండూరు,8ఎప్రిల్, ప్రభాతవార్త:*



మున్సిపాలిటిలోని నారబత్తోజు సైదాచారి ప్రమాదవశాత్తు చనిపోగా, విషయం తెలుసుకున్న మునుగోడు మాజి శాసన సభ్యులు , బిజెపి జాతీయ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మృతుడి కుటుంబానికి 3లక్షల రూపాలయ ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంటేష్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు అన్నెపర్తి యాదగిరి, బిజెపి నాయకులు కోమటి వీరేశం, కోడి శ్రీనివాసులు, గుంటి వెంకటేశం, కొత్తపాటి సతీష్, సంకోజు బ్రహ్మం,బోడ వెంకటేశం, బూతరాజు అంజమ్మ దేవదాస్, కొత్త అంజిబాబు, రాపోలు జగదీష్, తదితరులు ఉన్నారు.

# వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం



*చింతపల్లి,8ఎప్రిల్, ప్రభాతవార్త:*

చింతపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శనివారం కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు.ప్రెసిడెంట్ విగ్రహాల మదనాచారి, శ్రీరామదాసు వెంకటాచారి ,ప్రధాన కార్యదర్శి ధైవచాఇ , కోశాధికారి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవ వేడుకలు అబ్బురపరిచేవిదంగా నిర్వహించారు. భక్తులు భక్తి పారవశ్యంతో కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కళ్యాణానికి హైద్రాబాద్‌నుండి భక్తులు విచ్చేసి వేడుకలలో పాల్గొని బస చేసి వెళ్లినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదవాచారి, శ్రీకాంత్, కాసుల వెంకటచారి, జెల్ల రఘు, బోలసాని సత్యనారాయణ, కుమారచారి,జగన్ చారి, అరిష్ చారి, అజయ్ చారి, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ముస్లీంల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే భగత్‌కుమార్



త్రిపురారం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్నయాదవ్ అధ్వర్యంలో ఏరాప్టు చేసిన ఇఫ్తార్ విందులో అయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా ప్రభుత్వం నిలిచిందని, విద్య, ఉద్యోగ రంగాల్లో ముస్లీంలకు రిజర్వేషన్లు పెంచడంతో పాటు, ముస్లీంలకు రంజాన్ కానుకగా ఉచితంగా దుస్తులు అందజేయడంతో పాటు పవిత్ర రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో సంఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. ఉపవాస దీక్ష ముగింపు సందర్భంగా ఖర్జూర పండ్లను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, ఫామోజు వెంకటాచారి, ఎంపిటిసి అంబటి రాము, సీనియర్ నాయకులు రామచంద్రయ్య, జానయ్య, గుండెబోయిన కోటేష్‌యాదవ్, నగేష్‌యాదవ్, ఎఎంసి డైరెక్టర్ దైద రవి, మైనార్టీ నాయకులు రసూల్, ఖాదర్, బిస్మిల్లా, సోమయ్య, రామయ్యయాదవ్, శ్రీకాంత్, శ్రీనివాస్, రామకృష్ణ, రవి, ముస్లీం మత పెద్దలు, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

త్రిపురారం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



గొర్రెల పెంపకందారుల స్వయం సమృద్ధికి దోహదపడే గొర్రెల పంపిణీలో అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు సీ్వకరణతో పాటు, పంపిణీని ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా, పారదర్శకంగా చేపట్టాలని ఎంపిపి అనుములు పాండమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశమందిరంలో శనివారం ప్రాథమిక గొర్రెలపెంపకందారుల సహకార సంఘం అధ్యక్ష,కార్యదర్శులతో పాటు పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో అమె మాట్లాడారు. అనంతరం మండల పశువైద్యాధికారిణి డాక్టర్ సంకలమద్ది శశికళ మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో గతంలో ప్రాథమిక గొర్రెలపెంపకందారుల సహకార సంఘం పాలకమండల్ని ఎన్నుకొని, లాటరీ పద్ధతిలో మొదటి విడుదల గొర్రెలపంపిణీ చేపట్టామని, ప్రస్తుతం ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా రెండ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. గతంలో సమరిృంచిన దరఖాస్తులలో పూర్తి సమగ్ర సమాచారంతో పాటు లబ్ధిదారులు మరణించినట్లయితే వారి నామినీల వివరాలను సమరిృంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కెసి ప్రమీల, ఎంఇఓ దూపాటి బిక్షంరాజు, డాక్టర్ జ్ఞానేశ్వర్‌ప్రసాద్, గ్రామీణ పశువైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గొర్రెలకాపరుల సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో అగిన వందేభారత్ రైలు ..పలువురు ఘనస్వాతం

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

వందే భారత్ సికింద్రాబాద్-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభమై మొదటి సారి మిర్యాలగూడకు రాగా విద్యార్థులు, యువత, బిజెపి నాయకులు శనివారం ఘనగ స్వాగతం పలికారు. సికింద్రాబాద్ రైల్వేష్టేషన్లో 12గంటలకు ప్రధాని జెండా ఊపి ప్రారంభించగా 2గంటలకు మిర్యాలగూడ స్టేషన్‌కు చేరుకుంది. అధునాత మోడల్లో 160కిలోమీటర్ల వేగతంతో ప్రయాణిస్తున్న రైలును వీక్షించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు చేసుకున్నారు. విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు చేస్తూ జాతీయ జెండాలు చేత బూని రైలుకు స్వాగతం పలికారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా అవతరిస్తుందన్నారు. తొక్కిసలాట జరగకుండా మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అధ్వర్యంలో సిఐలు రాఘవేందర్, నరిసింహ్మారావు, ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐలు నరిసింహులు, సూరతేజ, పోలీస్ సిబ్బంది బందోస్తు చేశారు.



## ఇతర ప్రాంతాల నుండి ధాన్యంతో రాకుండా చర్యలు: అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



ఇతర ప్రాంతాల నుండి వచ్చే ధాన్యం రాకను అరికట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అదేశించారు. శనివారం మిర్యాలగూడ మండలం అలగడప టోల్‌గేట్ వద్ద ఏరాప్టు చేసిన చెక్‌పోస్టును పరిశీలించారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకను అరికట్టేందుకు సరిహద్దుల వద్ద చెక్‌పోస్టు ఏరాప్టు చేశామని తెలిపారు. అంధ్రా రాష్ట్రం నుండి మఠంపల్లి మీదుగా దాండియపు లారీలు వచ్చే అవకాశం ఉందని, వాటిని రాకుండా అడ్డుకునేందుకు అలగడప వద్ద చెక్‌పోస్టు ఏరాప్టు చేసినట్లు తెలిపారు. రెవిన్యూ, పోలీస్, వ్యవసాయ మార్కెటింగ్‌శాఖల అధికారుల సమన్వయంతో టీములను ఏరాప్టు చేశామని, బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి ధాన్యంతో రాకుండా గట్టిచర్యలు తీసుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ అనిల్‌కుమార్, సివిల్‌సప్లయ్ డిటి రామకృష్ణారెడ్డి , రూరల్ ఎస్ఐ నరిసింహులుగౌడ్, సివిల్‌సప్లయ్ అర్ఐ సురేందర్‌సింగ్, అర్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోదీ పర్యటన నిరసిస్తూ సిపిఐ అందోళణ

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



ప్రధాని నరేంద్రమోడి తెలంగాణ పర్యటనను నిరసిస్తూ మిర్యాలగూడ సిపిఐ నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నరేంద్రమోడీ 9 ఏళ్ల కాలంలో విద్యార్థి యువతకు చేసిన మేలు ఏమి లేదని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను విస్మరించి వ్యక్తిగత హామీలను అమలుపరుస్తున్నారన్నారు. అధికారంలోకి రాకముందుకు చాయివాలా అంటూ భ్రమలు కల్పించి అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారని అరోపించారు. విభజన చట్టం హామీలు అమలు చేయాలిృన కేంద్రం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎండి సయ్యద్, వెంకన్న, అస్గర్,చోటు, శ్రీనివాస్‌రాజు, బాబా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లను ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి

మాడ్గులపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ప్రభుత్వం ఐకెపి సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వెంటనే కొనుగోలు చేపట్టాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సి రెడ్డి డిమాండ్ చేశారు. కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాడ్గులపల్లి మండల కేంద్రంలో రైతులు ఆరబెట్టిన ధాన్యం రాసులను స్థానిక జడ్‌పిటిసి పుల్లెంల సైదులుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఆరు నెలలు కష్టపడి పండించి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లలో రాసులు పొయ్యగా వడ్డను మండుటెండల్లో ఎండబెట్టి రోజులు గడుస్తున్నప్పటికీ ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. వాతావరణంలో ఏర్పడిన మార్పుల కారణంగా వర్షం వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. కనీసం రైతులకు కల్లాల మీద కప్పుకోవడానికి పట్టాలు, తాగడానికి మంచినీటి సౌకర్యం కల్పించకపోవడ శోచనీయమన్నారు. మండుటెండల్లో రైతులు వడదెబ్బకు గురై చనిపోయే ప్రమాదం ఉందని మాడ్గులపల్లి మండలానికి ముగ్గురు ఎంఎల్ఎలు ఒక మంత్రి ఉన్నప్పటికీ ఐకెపి సెంటర్లు తెరవలేదని ధాన్యాన్ని కొనుగోలు చేయట్లేదని ఆరోపించారు. ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దాపురించిందని రైతుల పంటలను చివరి గింజ కొనుగోలు చేసేవరకు కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి బట్టు రాధామాధవరెడ్డి, వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, సత్యనారాయణ, వేములపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు పుట్టల వెంకన్న, కొమ్ము ఎన్ఎస్‌యూఐ నాయకులు బొంగర్ల వినోద్, గంద్రవారి గూడెం ఉపసర్పంచ్ నాగరాజు, మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కంకణాల నాగిరెడ్డి, కార్తీక్, రైతులు పిల్లుట్ల పార్వతమ్మ, కట్టా సుమలత మాధవరెడ్డి, వెంకటయ్య, లింగారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు జిల్లా కలెక్టర్

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

పట్టణంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, లిటిల్‌ప్లవర్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను అదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయాలని సూచించారు. అయన వెంట తహాశీల్దార్ అనిల్‌కుమార్, ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్‌లున్నారు.

# మున్నూరు కాపు సంఘం అన్నదాన సత్రకమిటి సమావేశం

మఠంపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లిక్షేత్రం ఆవరణలో నిర్వహిస్తున్న మున్నూరుకాపు సంఘం నిత్య అన్నదాన సత్రకమిటి సమావేశం శనివారం మట్టపల్లిలోని శ్రీకృష్ణదేవరాయ నిత్యాన్నదాన సత్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా మున్నూరు కాపుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైద్య వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవులరామారావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుట్ట కిశోర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిత్య అన్నదాన సత్రం అడహక కమిటిని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా తోట వెంకయ్య



నాయుడు, కోకన్వీనర్‌గా ఆకుల నాగేశ్వరరావు, అడహక్ కమిటి డైరెక్టర్లుగా పుట్ట కిశోర్, సున్నా జనార్ధన్‌రావు, కోలా నాగేశ్వరరావు, రాంశెట్టి అప్పారావు, గంధం రామ చంద్రయ్య, రామిశెట్టి విజయ మాధవి, కడియాల అప్పయ్య, గోపిశెట్టి తిరపతి వెంకటయ్య, గంధం రామచంద్రయ్య, కూరాకుల సాంబయ్య, పాడి కాశయ్యలను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా బజ్జూరి నారాయణస్వామి, జగన్‌మోహన్‌రావు, కోటయ్య, రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ మున్నూరు కాపుసంఘం సత్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన కాపు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సన్మానం

హుజూర్‌నగర్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త
నియోజవర్గ కోఆర్డినేటర్‌గా నియమితులైన మండవ వెంకటేశ్వర్లుగౌడ్‌ను నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు ఘనంగాసన్మానించారు. పూల మాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. మండవ వెంకటేశ్వర్లుగౌడ్ నాయ కత్వంలో పార్టీ మరింతగా బలోపేతం కావా లని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పట్టణ పార్టీ కన్వీనర్ కొమ్మగాని వెంకటేశ్వర్లుగౌడ్, గరిడేపల్లి మండలపార్టీ అధ్యక్షులు కేసరి నాగయ్య ముదిరాజ్, మఠంపల్లి మండలపార్టీ అధ్యక్షులు మాలోతు నాగునాయక్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, నేరేడుచర్ల మండలపార్టీ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, హుజూర్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు నేలపట్ల అంజయ్య గౌడ్, చింతలపాలెం మండల పార్టీ అధ్యక్షులు తిరుమలగిరి గోవిందు, పాలకీడు మండలపార్టీ అధ్యక్షులు పొదిళ్ల అమరయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మీసాల సైదులు, బిసిసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లుగౌడ్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుండేటి సతీష్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె.మస్తాన్,



తెలుగు యువత పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చల్లా వంశీ, ఎస్సీసెల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కస్తాల కనకరత్నం, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ మేకల రామారావుయాదవ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ చిన్న కోటిరెడ్డి, తెలుగు యువత నాయకులు తురక గోపి,బ్రహ్మయ్య, నర్సింహారావు, నాగరాజు, నాగవెల్లి జాను, రామానుజం తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త
మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివారం ఉదయం ఆలయంలో నిత్యహోమం, సుదర్శనహోమం, పూర్ణాహుతి, బలిహరణం, ఆరగింపు, మంగళ శాసనం, తీర్థప్రసాదగోష్టి జరిగాయి. సాయంత్రం రథసేవలో శ్రీవేణుగోపాలస్వామి రుక్మిణి సత్యభామాగోదాదేవిసమేతంగా గజ వాహనంతో గ్రామంలో ఊరేగింపు నిర్వ హించారు. తదుపరి ఆలయంలో నిత్యహోమం, బలిహరణం, నిత్యపూర్ణాహుతి, ఆరగింపు, మంగళశాసనం, తీర్థప్రసాదగోష్టి జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎంపి. లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తల మండలి సభ్యులు బండ్ల పవన్‌కుమార్,



ఆకుల గురవయ్య, గువ్వల రామకృష్ణ, పార్దనబోయిన మట్టపల్లి, సురభి కుశేల్, నందిగామ అంజమ్మ, ముడుంబై శ్రీనివాసా చార్యులు, సింగారా చార్యులు, శేషచార్యులు, అనంతా చార్యులు, సప్తగిరిచార్యులు, మధుసూద నాచార్యులు, ఆలయ అర్చకులు మనోహరా చార్యులు, హరీష్‌కుమా రాచార్యులు, భక్తులు ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నా న్నరు.

## ఇచ్చిన విభజన హామీలను బిజెపి ప్రభుత్వం అమలుచేయడంలో పూర్తిగా విఫలం

మఠంపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రం విడిపోయిన సందర్భంగా ఇచ్చిన విభజన హామీలను బిజెపి ప్రభుత్వం అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండలకేంద్రంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైద్రాబాద్‌కు వస్తున్న సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని అంబేద్కర్



విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి విభజన హామీలు అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురునాయకులు మాట్లాడుతూ ఎన్నికలలో గెలిచిన నాటినుండి నేటి వరకు బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు చేసిందేమీ లేదని అనేక కష్ట నష్టాలకు ఓర్చి అనేక ప్రణాళికలతో ప్రభుత్వరంగ సంస్థలు ఏర్పాటు చేసుకుంటే వాటిని అదాని, అంబానీలకు కారుచౌకగా అమ్మిపెడుతూ కార్పోరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్నాడని బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, సిపిఐ సీనియర్ నాయకులు దాశరధి రామకృష్ణ, రఘునాథపాలెం కార్యదర్శి సన్నగండ్ల చిన్నజాను, మఠంపల్లి శాఖ కార్యదర్శి కంటు కోటయ్య, కోటిరెడ్డి, జాని తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టంగా చదివితే బంగారు భవిష్యత్

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:
విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే మంచి బంగారు భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం రాత్రి హాలియాలోని భారతీయ సార్వత్రిక విద్యాలయం పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత 20 ఏళ్లుగా భారతీయ సార్వత్రిక విద్యాలయంలో చక్కని విద్యాబోధనలతో వేలాది మంది మారుమూల పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దారని పాఠశాల యజమాన్యం అలుగుల శ్రీనివాస్‌రెడ్డి శిల్పలను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం యజమాన్యం ఎమ్మెల్యే నోముల భగత్‌నుమెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎమ్ఈవో బాలునాయక్, బాసిరెడ్డి అక్కిరెడ్డి, జిల్లా యూత్, స్పోర్ట్స్ ఆఫీసర్ ధనుంజయ్, అంజనేయులు, ప్రధానోపాధ్యాయులు గోలి స్వాతి, చెరుపల్లి ముత్యాలు, ప్రసాద్‌నాయక్, సురభి రాంబాబు, దోరేపల్లి వెంకన్న, రామలింగయ్య, బుర్రి మొగులయ్య, సలీంపాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కొరకు నిరంతర కృషి

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త




విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కొరకు మేము అధ్యాపక బృందం నిరంతరం కృషి చేస్తామని గ్రీన్ వుడ్ పాఠశాల చైర్మన్ తుమ్మ సరితమరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని గ్రీన్ వుడ్ కృష్ణవేణి పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యనుపూర్తి చేసి ప్రాథమిక విద్యలోకి అడుగు పెడుతున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏ.వి.కృష్ణారావు, ప్రిన్సిపల్ రాజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మారయ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు, సిసి డ్రైన్లు ప్రారంభం

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త



పట్టణంలోని 13వ వార్డులో కౌన్సిలర్ తేజావత్ రాజానాయక్ ఆధ్వర్యంలో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, అంగన్వాడి స్కూల్‌లో బాత్‌రూంలను రూ.8లక్షల వ్యయంతో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో వార్డుకౌన్సిలర్స్ కస్తాల శ్రవణ్‌కుమార్, వెలిదండ సరిత వీరారెడ్డి, విజయ వెంకటేశ్వర్లు, బుల్లెద్దు ధనమ్మ జైలు, వేముల వరలక్ష్మి నాగరాజు, మాజీ కౌన్సిలర్ తేజావత్ రవినాయక్, పులిచింతల అంజిరెడ్డి, పులిచింతల వెంకటరెడ్డి, బరిగల ఏసుపాదం, బాబా, షేక్ లతీఫ్ పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మునగాలలో తాగు నీటి కటకట

## వేసవికి ముందే తీవ్రం పట్టించుకోని పాలకవర్గం

*మునగాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో వేసవికి ముందే తాగు నీటి కటకట ఏర్పడింది. వేసవికి ముందే సమస్య తీవ్రతరమైనా పాలకవర్గం పట్టించుకోకపోవడం గమనార్హం. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వేసవి రాగానే తాగు నీటి కష్టాలు ప్రారంభమయ్యే విషయం తెలిసిందే అయినప్పటికీ సమస్య ఉత్పన్నం కాకుండా తాగు నీటిని అందించాల్సిన బాధ్యత తీసుకోవాల్సిన పాలకులు, అధికారులు వైఫల్యం చెందుతున్నారు. దీంతో జిల్లా కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రంలోనే తాగు నీటి సమస్య ఏర్పడిందంటే గ్రామాల పరిస్థితి చెప్పనక్కర్లేదని పలువురు చర్చించుకుంటున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ట్యాంకులు, మోటార్ల మరమ్మత్తులు, మిషన్ భగీరథ తాగు నీరు ఏర్పాటు చేసినా సమస్య పరిష్కారం కాకపోవడంలో అధికారుల చేతి వాటం ప్రదర్శించడమేనని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయితీ పాలకవర్గం మోటార్ మరమ్మత్తుల విషయమై నిత్యం ఖర్చులు రాస్తుండడం, పాత మోటార్లనే మరమ్మత్తులు చేపట్టడంతో సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొన్నప్పటికీ అధికారులు, నాయకులు సమస్యను ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో గ్రామపంచాయితీ పాలకవర్గం ఇష్టారాజ్యంగా రెండు, మూడు రోజుల పాటు నీటిని విడుదల చేయడంలో జాప్యం జరుగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే గ్రామంలో మిషన్ భగీరథ నీరు వస్తాయనే సాకుతో మంచి నీటిని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని మోటార్ల మరమ్మత్తుల విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. ఇదిలాగే కొనసాగితే వేసవిలో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అకాశం ఉ ందన్నారు. ప్రశ్నించిన వారికి మాత్రమే ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాధు చేయనున్నట్లు పలువురు గ్రామస్తులు తెలుపుతున్నారు.



# ప్రతి ఒక్కరు బలగం సినిమాను ఆదరించాలి

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

తెలంగాణ యాస, భాషలో పల్లె పరిసరాలను, చరిత్రను కళ్లకు కట్టినటుల చూపించిన టెక్నీషియన్లు, చిత్ర యూనిట్‌కు అభినందనలని, ప్రతి ఒక్కరు బలగం సినిమాను ఆదరించాలని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలోని జీఎం కన్వెన్షన్ హాల్‌లో బలగం చిత్ర యూనిట్ బృందానికి పౌర సన్మానం నిర్వహించారు. దర్శకుడు వేణు, నిర్మాత దిల్‌రాజు, ఆయన కుమార్తె హన్షిత, ఇతర నటీనటులను ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సీఈవో గోనారెడ్డితో కలిసి సన్మానించారు. ముందుగా చర్లపల్లి – మర్రిగూడ బైపాస్ నుండి కోమటిరెడ్డి కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోమటిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై చిత్ర యూనిట్ బృందాన్ని ఘనంగా సత్కరించి మాట్లాడారు. దిల్ రాజు అంటే దిల్ ఉన్న మనిషి అని, ఆయన తీసిన సినిమాలు ఎన్నో ప్రజలకు చేరాయన్నారు. ఆయన తీసిన ప్రతీ సినిమా చూస్తుంటానని, దిల్ రాజు తలుచుకుంటే భారీ బడ్జెట్ సినిమాలు తీయగలరని, కానీ కొత్తవారిలో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ సినిమాలు తీస్తారన్నారు. ప్రజలను మేల్కొపేలా ఆయన సినిమాలు ఉంటాయన్నారు. దిల్‌రాజ్ కుమార్తె హన్షిత దిల్‌రాజ్ ప్రొడక్షన్ పెట్టి ఆయన కంటే వంద అడుగులు ముందుకేశారన్నారు. సినిమాలో చివరి పాట ప్రతి ఒక్కరినీ కదిలించి కన్నీరు పెట్టించిందన్నారు. ఇప్పటికే ఆరు సార్లు సినిమా చూశానని మళ్లీ చూడాలనిపిస్తుందన్నారు. చివరి పాట పాడిన మొగిలయ్య రెండు కిడ్నీలు చెడిపోయాయని వారికి రూ. 2 లక్షల చెక్కును అందించారు. కిడ్నీలు మార్చేందుకు ఎంత ఖర్చు అయినా తాను భరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సినిమాకు నేషనల్ అవార్డు కోసం ఎంపికకు ప్రతిపాదనలు పంపాలన్నారు. గ్రామీణ ప్రాంత నటీనటులతో తీసిన తెలంగాణ ప్రాంతానికి చెందిన సినిమాకు అవార్డు కోసం ఎంపీగా తాను కూడా లేఖ రాస్తానన్నారు. కుటుంబ కలహాలు వీడి కలిసి ఉండాలన్నారు. పల్లెటూరి సెంటిమెంట్‌ను, కుటుంబ బంధాల గొప్పతనాన్ని ఎంతో భావోద్వేగంతో తెరకెక్కించారన్నారు.



# ప్రజా వైద్యుడు వీరేశ్వర్‌కు ప్రజల కన్నీటి వీడ్కోలు..

*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

**-పలువురి ప్రముఖుల సంతాపం,**

**ఘననివాళి..విషాదఛాయలో గోగువారిగూడెం**

అదర్శ వైద్యుడికి అశ్రునయనాలతో అంతిమ సంస్కారాలు. అవయదానంతో పలువురికి ప్రాణదానం. అదర్శ భావాలతో చిన్న వయసులోనే వైద్య విద్యనభ్యసించి, ప్రజాసేవ ధ్యేయంగా తాను నమ్మిన సిద్ధాంతాల కొరకు తన వ్యక్తిత్వం, భావాలను నచ్చిన సహధర్మచారి నిర్మలను అదర్శ కులహంతర వివాహం చేసుకొని ఆమె సహకారంతో ఖమ్మం నగరంలోని మాతృశ్రీ, సంకల్పసి స్టార్ సూపర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బండ్ల వీరేశ్వర్(45) బ్రెయిన్‌డెడ్‌తో గురువారం రాత్రి హైద్రాబాద్‌లో మృతి చెందాడు. మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ వీరేశ్వర్ వృత్తి రీత్యా ఖమ్మం వెళ్లారు. పదేళ్ల నుండి సంకల్పగ్రూప్ అఫ్ హాస్పిటల్స్ పేరుతో ఖమ్మంనగరంతో పాటు తిరుపతి, కోదాడ, కొత్తగూడెం పట్టణాల్లో పలు అసుపత్రులు ఏర్పాటు చేసి రోగులకు తక్కువ వైద్య ఖర్చుంతో నాణ్యమైన మెరుగైన వైద్య సేవలందించి పలువురి మన్ననలు పొందారు. అదే సూపర్ స్పెషాలిటీతో పలువురు వైద్యులు, నర్సింగ్ విద్యార్ధులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారు. చిన్న తనం నుండే చదువులో చురుకుగా ఉండే వీరేశ్వర్ సర్వేల్‌తో పాటు పలు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఎంసెట్ రాసి మెరుగైన ఫలితాలు సాధించి గాంధీ హాస్పిటల్‌లో ఉచితంగా వైద్య విద్యానభ్యసించారు. భర్త అశయాలకు అనుగుణంగా వ్యవహరించే అయన ధర్మపత్ని నిర్మల అయన చేసే సేవలకు అన్ని విధాల వెన్నుదన్నుగా నిలిచింది. తన సొంత ఊరిపై మమకారంతో తరచూ తన రక్త సంబంధికులను కలుసుకొని గ్రామానికి ఎదో చేయాలనే తపనతో ఉండే వారు. తన వృత్తి ద్వారానే ప్రజాసేవ చేయాలనుకున్న అయన అశయాలకు అనుగుణంగా తనకు పిల్లలు వద్దని కుటుంబ నియంత్రణ చేయించుకొని వైద్య వృత్తికి అంకితమై తన చివరి గడియల్లో సైతం తన అంతిమ సంస్కారాలు తన కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల సమక్షంలో జరగాలన్న అయన చివరి కోరిక మేరకు శనివారం తన సొంత గ్రామంలో కుటుంబ సభ్యుల, గ్రామస్తుల, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య, డాక్టర్ వీరేశ్వర్ ఇక లేడనే నిజాన్ని తట్టుకోలేని గ్రామప్రజలు,తన ఇంటిల్లి కుటుంబ సభ్యుల్ని కోల్పోయినంత బాధలో అశ్రునయనాల మధ్య అంతిమ వీడ్కోలు పలికారు. అయనను కడసారి చూసేందుకు స్నేహితులు, బంధువులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.



# మర్రిగూడ 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వీడని గ్రహణం!

*మర్రిగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు మర్రిగూడ మండల కేంద్రంలోని ఆసుపత్రికి పట్టిన గ్రహణం వీడడం లేదు. గత ఆరు సంవత్సరాల క్రితం నాబార్డు కింద మంజూరై రూ. 4 కోట్లతో నిర్మించబడిన నూతన భవనం ఎట్టకేలకు మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార ప్రభుత్వం తరపున బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలవడానికి హడావిడిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారు. 8 మంది జూనియర్ డాక్టర్లను, మరో 14 మంది నాలుగవ తరగతి సిబ్బందిని నియమించారు. అయినప్పటికీ ఇప్పటి వరకు ప్రాథమిక ఆసుపత్రి సిబ్బంది మాత్రమే విధులు నిర్వహించడం గమనార్హం. కాగా 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మారుస్తామని హామీ ఇచ్చారు. అయితే మునుగోడు నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి అప్‌గ్రేడ్ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. మర్రిగూడ మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దినట్లైతే నాంపల్లి, చండూరు, నారాయణపురం, మాల్, చింతపల్లి, గుర్రంపోడు, గట్టుప్పల్ పరిసర ప్రాంతాల నుండి వచ్చే రోగులు, గర్భిణీలకు, కుటుంబ నియంత్రణ, అత్యవసర వైద్య సేవలకు అందుబాటులో ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ పరిసర ప్రాంతం నుండి హైద్రాబాద్ ఇంచుమించు 100 కిలోమీటర్లు ఉండగా నల్లగొండ 70 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. చౌటుప్పల్‌కు పడకలు మార్చాలని మునుగోడు ప్రజాప్రతినిధులు యోచిస్తున్నట్లు సమాచారం. ఆ ప్రాంత పరిసరాల ప్రజలకు కేవలం ఐదు కిలోమీటర్ల దూరం ఉంటుంది. నియోజకవర్గంలోని ఆసుపత్రికి సకల సౌకర్యం కలిగి ఉన్నది మర్రిగూడ మాత్రమేనని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మర్రిగూడ మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ నల్ల యాదయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

